# సూర్య

www.suryaa.com

# విలేకరులు కావలెను

ఖమ్మం జిల్లాలో..

సత్తుపల్లి ఆర్సీ, వేంసూర్, తల్లాడ, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి & మధిర రూరల్, ఏన్కూర్

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :

సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525



# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి...






గురువారం 26, సెప్టెంబర్ 2024 8 పేజీలు




## యువత స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )- యువత స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.బుధవారం కొత్తగూడెం క్లబ్ లో జరిగిన జిల్లాస్థాయి యువజనోత్సవాలలో భాగంగా బుధవారం జిల్లా క్రీడా, యువజన శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.

4లో

## కొత్తగూడెంలో కిడ్నాప్

# కలకలం

రెండు గంటల పాటు తీవ్ర ఉత్కంఠ

ఘటనా స్థలానికి చేరుకున్న డీఎస్పీ, ఇద్దరు సీఐలు

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెంలో ఇద్దరు పిల్లల కిడ్నాప్ అంటూ సాగిన ప్రచారం తీవ్ర కలకలం రేపింది.కొత్తగూడెం మున్సిపాలిటీలోని ఒకటవ వార్డు ఎస్కేటి అపార్ట్మెంట్ ఏరియాలో ఈ ఘటన బుధవారం చోటు చేసుకుంది. అప్పటి వరకు అడుతూ పాడుతూ తమ కళ్లముందే ఉన్న చిన్నారులు ఒక్కసారిగా మాయం కావడంతో వారి తల్లిదండ్రులు అందోళనకు గురైయ్యారు. పాల్వంచ మున్సిపాలిటీలో ఏఈగా విధులు నిర్వహిస్తున్న రాము పిల్లలు ఇద్దరు కిడ్నాప్ అయ్యారని ప్రచారం జోరందుకుంది. పిల్లలకు సంబంధించిన ఫోటోలు వాట్సాప్ గ్రూపులలో చక్కర్లు కోట్టాయి. విషయం తెలుసుకున్న వన్టౌన్ సీఐ కరుణాకర్, త్రీటౌన్ సీఐ శివప్రసాద్లు తమ బృందంతో గాలింపు చర్యలు చేపట్టారు. సమయం గడుస్తున్న కొద్ది పిల్లల తల్లిదండ్రులలో ఆందోళన ఎక్కువవుతువచ్చింది. విషయం చెవిన పడటంతో కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు.

2వ పేజీలో...







కనకం సైదులు

## జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ అధ్యక్షులుగా కనకం సైదులు

సత్వర ఇండ్ల స్థలాల సాధనకు కృషి

ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్): స్థంభాద్రి జర్నలిస్టు మ్యూచువలీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌజ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఖమ్మంకు అధ్యక్షులుగా కనకం సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సొసైటీ ఆవిర్భావం నుంచి అధ్యక్షులుగా కొనసాగిన ఏనుగు వెంకటేశ్వరరావు రాజీనామాతో ఈ ఎన్నిక అనివార్యమైంది. బుధవారం స్థానిక మంచికంటి భవనంలో టియుడబ్ల్యూజె (ఐజేయు), టియుడబ్ల్యూజె (టిజెఎఫ్), టియుడబ్ల్యూజెఎఫ్ జర్నలిస్టు సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. ఇండ్ల స్థలాల సాధనకు సంబంధించి తీసుకోవాల్సిన కార్యాచరణపై చర్చించారు. అనంతరం జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ డైరెక్టర్లు సమావేశమై నూతన అధ్యక్షున్ని ఎన్నుకోవడంతో పాటు పలు తీర్మానాలు చేయడం జరిగింది.

2లో

నీట్ లో 128వ రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన కిరణ్మయి

ఆనంద ఉత్సవాలు జరుపుకుంటున్న కనకేష్ కుటుంబ సభ్యులు



## కాంపెల్లి కనకేష్ ఇంట్లో విరబూసిన

# విద్యా కుసుమాలు



తన్మయి



కిరణ్మయి

2లో

పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) - ఒక కుటుంబంలో తల్లిదండ్రులు విద్యావంతులైతే ఆ కుటుంబానికి చెందిన పిల్లలంతా విద్యావంతులే అవుతారు అనేది ఇద్దరు విద్యార్థినిలు నిరూపించారు. పాల్వంచ పట్టణానికి తండ్రి ఒక రాజకీయ నేతగా ఒక వ్యాపారవేత్తగా పరిచయం ఉండి ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. తండ్రికి తగ్గ కుమార్తెలుగా తామేమి తక్కువ కాదంటూ ఆ కుటుంబానికి చెందిన తన్మయి, కిరణ్మయి నీట్ లో 128వ ర్యాంకులు సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయిలోని ఎంతో పేరు తెచ్చుకున్నారు.

# కొత్తగూడెంలో కిడ్నాప్ కలకలం

మొదటి పేజీ తరువాయి

అయితే చిన్నారులు వాళ్లనాయనమ్మకు చేప్పి ఇరవై అడుగుల దూరంలో ఉన్న కొత్తగూడెం ఏరియా అసుపత్రిలో వైద్యుడుగా పనిచేస్తున్న డాక్టర్ ఇంట్లో వాళ్ల బాబుతో అడుకునేందుకు వెళ్లారు. ఆ విషయం తెలుసుకొని చిన్నారుల తల్లిదండ్రులు,పోలీసులు అక్కడికి చేరుకున్నారు.పిల్లలు క్షేమంగా ఉండటంతో వారి తల్లిదండ్రులు ఆనంద బాష్పలతో పిల్లలను హద్దుకున్నారు. చిన్నారులు తమ ఇంటి నుంచి వెళ్లే సమయంలో తాము డాక్టర్ ఇంటికి వెళ్తున్నామని వాళ్ల నాయనమ్మకు చేప్పి వెళ్లినట్లు తెలిసింది. అయితే ఆమే ఆ విషయాన్ని మరిచిపోవడంతో పిల్లలు కిడ్నాప్‌కు గురైయ్యారని తల్లిదండ్రులు కలతచెందారు.ఎట్టకేలకు చిన్నారులు క్షేమంగా ఉన్నట్లు తెలుసుకొని ప్రతిఒక్కరు ఊపిరిపీల్చుకున్నారు.

### ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలి: డిఎస్పీ అబ్దుల్ రెహమాన్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీలో ఒకటవ వార్డు పరిధిలోని ఎస్‌కెటి అపార్ట్ మెంట్ వద్ద చిన్నారుల కిడ్నాప్ కథా సుఖాంతం కావడంతో అక్కడికి చేరుకున్న డిఎస్పీ అబ్దుల్ రెహామాన్ స్థానికులకు పలు సూచనలు చేశారు. అపార్ట్ మెంట్ పరిధిలో, విద్యుత్ స్థంబాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పిల్లల కిడ్నాప్ కథసుఖాంతం అయినప్పటికి కొత్తగూడెం మున్సిపాలిటీకి ఒకటవ వార్డులోని కొంత ప్రాంతం శివారులో ఉండటంతో దొంగల బెడద కూడా ఉంటుందని తెలిపారు. ఏ ఉపద్రవం సంభవించకుండా ముందస్తుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఉపయోగం ఉంటుందని అన్నారు. పోలీస్ శాఖ కూడా ప్రత్యేక చర్యలు తీసుకొని రాత్రి సమయంలో గస్తీని ముమ్మరం చేస్తామని హామి ఇచ్చారు. సీసీ కెమెరాల ఏర్పాటు విషయంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి ముందుకు సాగాలన్నారు. ప్రజల శ్రేయస్సుకోసం పోలీస్‌శాఖ అనునిత్యం పాటుపడుతుందని అందుకు ప్రజల నుంచి కూడా సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ కరుణాకర్, త్రీటౌన్ సీఐ శివప్రసాద్, త్రీటౌన్ ఏఎస్ఐ రఘులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ అధ్యక్షులుగా కనకం సైదులు

మొదటి పేజీ తరువాయి

తొలుత సంఘం ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశమై ఏనుగు వెంకటేశ్వరరావు రాజీనామాను సభ్యుల చర్చల అనంతరం ఆమోదించడం జరిగింది. నూతన అధ్యక్షులుగా కనకం సైదులు పేరును ఏనుగు వెంకటేశ్వరరావు ప్రతిపాదించగా వై. సాంబశివరావు బలపరిచారు. పోటీ లేకపోవడంతో అధ్యక్షునిగా కనకం సైదులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాసరావు ప్రకటించారు. అనంతరం కనకం సైదులు అధ్యక్షతన సొసైటీ డైరెక్టర్ల సమావేశం జరిగింది. ఈసమావేశంలో తొలి తీర్మానాన్ని మైసా పాపారావు ప్రవేశపెట్టారు. సంఘ సభ్యత్వాన్ని పెంపుదల చేయాలని వీలైనంత త్వరలో అర్హత కలిగిన సభ్యులందరికి సభ్యత్వం ఇవ్వడంతో పాటు అన్ని సంఘాలను కలుపుకుని ఇండ్ల స్థలాల సాధనను మరింత వేగవంతం చేయాలని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా అమోదించారు. అధ్యక్షులు కనకం సైదులు సొసైటీకి ఇప్పటి వరకు ఉపాధ్యక్షులుగా, కార్యదర్శిగా, కోశాధికారిగా పనిచేసిన వారు రాజీనామా చేసి తిరిగి నూతనంగా ఎన్నిక జరపాలని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. జర్నలిస్టు యూనియన్ల సహకారం కూడా తీసుకోవాలని మూడు సంఘాల నుంచి ఒక్కొక్కరి చొప్పున సలహా మండలిగా ఏర్పాటు చేసుకోవాలని సమావేశం నిర్ణయించింది. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులతో నిరంతరం సంబంధాలు నిర్వహిస్తూ వీలైనంత త్వరగా స్థలాలను రాబట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు బత్తుల వాసు, అలస్యం అప్పారావు పాల్గొన్నారు. వాసు వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

# కాంపెల్లి కనకేష్ ఇంట్లో విరబూసిన విద్య కుసుమాలు

మొదటి పేజీ తరువాయి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని అందరికీ సుపరిచితులైన కాంపల్లి కనకేష్ కుమార్తెలైన తన్మయి, కిరణ్మయి ఒకరు నీట్‌లో, మరొకరు అనేక ర్యాంకులు సాధించి ప్రస్తుతం ఎంబిబిఎస్ వైద్య వృత్తి కోర్సును మొదటి సంవత్సరం చదువుతున్నారు. పాల్వంచలోని రెజీనా పాఠశాలలో 10వ తరగతి చదివిన కిరణ్మయి మొదటి నుంచి విద్యారంగంలోనే అందరికంటే ముందు ఉండేది. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో10/10 సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత హైదరాబాదులోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ చదివిన కిరణ్మయి 1000 మార్కులు గాను 973 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలోనే ర్యాంకు సాధించింది. ఆ తర్వాత పిఎస్ ఎంసెట్లో 278 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలోనే టాపర్ గా నిలిచింది. ప్రస్తుతం ఆమె హైదరాబాదులోని ఏఐఎంఎస్, టిఎస్ టిసి లో కౌన్సిలింగ్ పొంది వరంగల్ లోని కాకతీయ మెడికల్ కళాశాల కు వచ్చింది. పాల్వంచ పట్టణానికి చెందిన కాంపల్లి కనకేష్ , సంధ్యలకు చెందిన కుమార్తెలు కాంపెల్లి తన్మయి, కిరణ్మయి లు ఉన్నత విద్యను అభ్యసించి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం పట్ల పాల్వంచ పట్టణవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కనకేష్ సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఆడపిల్లలు పుట్టగానే భారం అనుకుంటారు.. గుండెల పై కుంపటి అంటుంటారు అనుకున్నది సాధించాలంటే దృఢనిశ్చయంతో పట్టుదలతో ఆడపిల్లలు సాధించలేనిది ఏదీ లేదని నా బిడ్డల రూపంలో నిరూపించుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజా పాలనలో ఎమ్మెల్యే జారేకు వినతుల వెల్లువ



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )-** మండల పరిధిలోని గండులుపల్లి గ్రామ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ క్యాంపు కార్యాలయంలో బుధవారం వినతుల వెల్లవతో క్యాప్ కార్యాలయం కిక్కిరిసిపోయింది. మండలం నుండి పలు గ్రామాలలో ని ప్రజలు పలు సమస్యలతో ఎమ్మెల్యే జారెను కలిసి వినతి పత్రాలు అందజేశారు. సమస్యతో వచ్చిన ప్రజలను ఎమ్మెల్యే జారే అక్కున చేర్చుకొని సమస్యలను పరిష్కరించే దిశగా ప్రజలకు హామీ ఇస్తూ పలు సమస్యలను వారి ముంగిటే పరిష్కరిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. ఎటువంటి సమస్యనైనా ఆయన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు నిత్యం ప్రజా సేవలో నిమగ్నం అవుతూ మండలంలోని ప్రతి కార్యక్రమానికి హాజరవుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం...

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్..





**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్ )-** ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిశుభ్రతకు నిత్యం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పాల్వంచ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్యశిబిరాన్ని జిల్లా కలెక్టర్ డీఎంహెచ్ ఓ భాస్కర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పరిశుభ్రతపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కార్మికులకు సూచించారు. కార్మికులంతా వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకొని అవసరమైన చికిత్సలు చేయించుకోవాలన్నారు. నిత్యం పారిశుధ్య చర్యల్లో నిమగ్నమయ్యే కార్మికులు ఆరోగ్య సమస్యల విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. ప్రజా సేవలో పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తిస్తుందని వారికి పలు సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రాధాన్యతను ఇవ్వనుందని చెప్పారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజా రోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మి కులు అందిస్తున్న సేవలను జిల్లా కలెక్టర్ కొనియాడారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన పలువురు పారిశుధ్య కార్మికులను ఆయన శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మున్సిపల్ కమిషనర్, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు సేవించడం నేరం

### సైబర్ నెరవేల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-** సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెడ్ కానిస్టేబుల్ మన్సూర్ అన్నారు. బుధవారం ఈ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్ ఆదేశాల మేరకు శ్రీవిద్య జూనియర్ కళాశాల, రాధిక హై స్కూల్ లో సైబర్ జాగ్రుకా దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్‌ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ డదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్ గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులు కాజేస్తున్నారన్నారు. ఆన్లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్లు పై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మాయ మాటలు చెబుతూ బహుమతులు వచ్చాయని లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని, ఇతరత్రా ఆశ చూపి ఆన్లైన్ ద్వారా డబ్బులు ఎరవేస్తారని అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్లకు స్పందించరాదని తెలిపారు. అంతే కాకుండా గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా వస్తే ఆశ్రమం కలిగించవద్దని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలు అమ్మే వారి సమాచారం ఉంటే దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నిరోషా, వైస్ ప్రిన్సిపల్ రవి ప్రసాద్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీలో రూ 7 కోట్లు పెట్టుబడులు కథనం పై సమగ్రవిచారణ చేపట్టాలి

### జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేయనున్న మాజీ జడ్పీటీసీ గుండు శరత్



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాచలం ఏజెన్సీలో గిరిజన చట్టాలకు విరుద్ధంగా గిరిజన ఇసుక క్వారీల పేరు తో డబ్బులు వసూలు చేస్తున్న వారి పై సమగ్ర విచారణ జరిపి బాధితులపై చర్యలు తీసుకోవాలని మాజి జడ్పీటీసీ గుండు శరత్ డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. గత రెండు రోజులుగా ఓ పత్రికలో వరుస గా ఇసుక క్వారీలకు రూ 7కోట్లు పెట్టుబడులు అనే కథనాల పై భద్రాచలం మాజి జడ్పీటీసీ గుండు శరత్ స్పందిస్తు ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో విష సంస్కృతి మూలంగా గిరిజన ఇసుక సొసైటీలు నష్టపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడుల్లో పోలీస్ శాఖావారి ప్రమేయం ఉందని వస్తున్న ఆరోపణలకు జిల్లా ఎస్పీ బాధ్యత గా సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను బయటకు తీసి బాధ్యతలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీగిరిజన ఇసుక సొసైటీ ల్లో బినామీల పాత్ర పై త్వరలో గిరిజన సంఘాలతో ఉద్యమం చేపడతామని భద్రాచల మాజీ జడ్పిటిసి గుండు శరత్ హెచ్చరించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పై కేసు నమోదు




చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసిన ఘటన మండల పరిధిలో జరిగింది.. చంద్రుగొండ ఎస్సై జి స్వప్న తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మంగళవారం రాత్రి అయ్యన్నపాలెం గ్రామ శివారు జాతీయ రహదారిపై ఎస్సై స్వప్న తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా సీతాయిగూడెం ఎదుళ్ళ వాగు నుంచి రెండు ట్రాక్టర్లు ఇసుక లోడుతో వచ్చాయి. వాటికి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో వెంటనే రెండు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక, మట్టి, తోలకాలు ఎవరు చేపట్టిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ కానిస్టేబుల్స్ హైమద్ మియా, రాంబాబు, పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణపై సిఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)– జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు డిఎస్పి రెహమాన్ ఆదేశానుసారం కొత్తగూడెం త్రీ టౌన్ సిఐ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్లకు డ్రగ్స్ నివారణ పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మత్తుకు బానిసలు కాకుండా వారిని నమ్ముకున్న కుటుంబాలు రోడ్డున పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గంజాయి కి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వలన్నారు. సమాచారం తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రఘు, సిబ్బంది హీమాలాల్, ,వెంకట్, నాగరాజు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## భద్రాచలం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలిలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య..




భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలం అభివృద్ధికి, కరకట్ట నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. రామాలయం ఏరియా గంగమ్మ తల్లి సిపిఎం శాఖ ప్రథమ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచలం అభివృద్ధికి, గోదావరి కరకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని ఆయన అన్నారు. భద్రాచలం అభివృద్ధి పట్ల గత పాలకులు చిన్నచూపు చూశారని నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ,ఈ ప్రాంతం పైన పట్టున్న మంత్రి తుమ్మల ప్రత్యేక శ్రద్ధ చూపి భద్రాచలం అభివృద్ధికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజనలోను, జిల్లా విభజనలోను తీవ్రంగా నష్టపోయింది భద్రాచలం ప్రాంతమని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి తగిన నిధులు కేటాయించాలని ఆయన అన్నారు. భద్రాచలం కు ఆనుకుని ఉన్న ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపాలని కోరారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిలో సిపిఎం ప్రజాప్రతినిధుల కృషి మరువలేనిదని భవిష్యత్తులో భద్రాచలం సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మహాసభ ప్రారంభానికి ముందు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి, అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, ఎస్.డి ఫిరోజ్, పార్టీ సీనియర్ నాయకులు ధనకొండ రాఘవయ్య, ఆటో యూనియన్ నాయకులు కిలారి శ్రీనివాస్, డివైఎఫ్ఐ నాయకులు డి సతీష్ కుమార్, పార్టీ సభ్యులు ఆది, పోషాలు, గంగా, సుధా, భవాని, తదితరులు పాల్గొన్నారు. రామాలయం గంగానమ్మ సిపిఎం శాఖ కార్యదర్శిగా ఓలిటి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## జిల్లాస్థాయికి ఎంపిక అయిన గీతాంజలి స్కూల్ విద్యార్థి శంకర్

### అభినదించిన మాజీ వైస్ ఎంపీపీ దారా




దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )– పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న వీర శంకర్ అనే విద్యార్థి రామోజీ గేమ్స్ లో ఎస్ జి ఎఫ్ వాలీబాల్ టీంలో జిల్లాస్థాయికి ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మేడిద వెంకటరత్నం, మాజీ వైస్ ఎంపీపీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు లు విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకట్ రత్నం మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ఏదో ఒక నైపుణ్యత దాగి ఉంటుందని దానిని వెలికి తీసి ఆ రంగంలో నిష్ణాతులుగా తయారు చేయడంలో గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కృషి అమోఘమని అన్నారు. అనంతరం మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ దిశలోనే జిల్లాస్థాయికి క్రీడల్లో ఎదిగిన విద్యార్థి వీరా శంకర్ ను విద్యార్థి తల్లిదండ్రులను ఆయన అభినందించారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించినప్పుడే బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు మంచి స్థాయికి ఎదిగి ఉన్న ఊరికి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడలలో విద్యార్థిని విద్యార్థులకు మంచి ఫలితాలను అందిస్తున్న గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ పి ఈ టి నాగబాబును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇల్లందు మండల విద్యాశాఖ అధికారిగా టీవీఆర్ఎన్ స్వామి



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు పట్టణంలోని ఇందిరానగర్కు చెందిన టివిఆర్ఎన్ స్వామి ఇల్లందు మండల విద్యాశాఖ అధికారిగా నియమితులయ్యారు. నిన్న మొన్నటి వరకు తాను చదువుకున్న పట్టణంలోని జేబీఎస్ హైస్కూల్లో మెయిన్ రోడ్ హైస్కూల్లో హెచ్ఎం గా పనిచేసిన టివిఆర్ఎన్ స్వామి ఇల్లందు మండల విద్యాశాఖ అధికారిగా నియమితులు కావడంతో పట్టణంలోని తల్లిదండ్రులు మిత్రులు బంధువులు హర్షం వ్యక్తం చేశారు. ఆశ్చర్యకరమైన విషయం. తాను ఇల్లందులోనే ప్రభుత్వ పాఠశాలలో చదివి ఆ పాఠశాలలకు హెచ్ఎం గా పనిచేసి అదే మండలం ఇల్లెందుకు మండల విద్యాశాఖ అధికారిగా నియమితులు కావడంతో పలువురు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. తన కుటుంబ సభ్యుల తోపాటు పట్టణంలోని మేధావులు బంధువులు మిత్రులు ఆశ్చర్యంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. తాను ఐఎఎస్ కు ప్రిపేర్ అయి ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణుడు అయినప్పటికీ మెయిన్స్ లో క్వాలిఫై కాకపోవడంతో తాను కోరుకున్న ఆశను వదిలిపెట్టి లభించిన టీచర్ ఉద్యోగంతో సరిపెట్టుకొని బాల బాలికల పట్ల నిబద్ధతతో విద్యాబుద్ధులు చెప్పించారు. ఉన్నత పాఠశాలను సక్రమ పద్ధతిలో నడిపించడమే కాక విద్యార్థులచే ఉన్నత విద్యా ప్రమాణా లను సైతం తీసుకురావడం విద్యార్థుల తల్లిదండ్రుల మెప్పును పొందడం తన కృషికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఇటీవల ఉత్తమ బెస్ట్ హెడ్మాస్టర్ గా రాష్ట్ర ప్రభుత్వం చే అవార్డును అందుకోవడం తన జన్మకు సార్థకంగా చెప్పుకోవచ్చు.

### ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఎం సత్యనారాయణ



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– చంద్రుగొండ మండల విద్యాశాఖ అధికారిగా మహంకాళి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలో సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. మహంకాళి సత్యనారాయణ రేపల్లెవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ ఎఫ్ఏసి ఎంఈఓ గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ ఎంఈఓ గా పనిచేస్తున్న ఎంఈఓ సత్తెనపల్లి సత్యనారాయణ ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓ సత్యనారాయణను పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# యువత స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి







జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )–** యువత స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.బుధవారం కొత్తగూడెం క్లబ్ లో జరిగిన జిల్లాస్థాయి యువజనోత్సవాలలో భాగంగా బుధవారం జిల్లా క్రీడా, యువజన శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పైన అపారమైన భారం ఉంటుందని, ఏదైనా యువతతోనే సాధ్యం అవుతుందని, దానికి అనుగుణంగా యువత ముందుకు సాగాలన్నారు. కొమురం భీం ఇదే అటవీ ప్రాంతంలో తిరిగారన్నారు. అదేవిధంగా రుద్రమదేవి ఆనవాళ్లు చంద్రుగొండ గుట్టల పైన ఇంకా కనబడుతున్నాయని, శక్తివంతమైన వ్యక్తులు శక్తివంతమైన ప్రాంతం నుండి వస్తారని వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాని ఇంకా అభివృద్ధి పరచాలని కోరారు. స్వామి వివేకానంద ప్రసంగాల ద్వారా యువత ఆకర్షితులై పెద్ద ఎత్తున స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. స్వాతంత్ర సమరయోధుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని యువత దేశాభివృద్ధికి తోడ్పడి దేశాన్ని ముందుకు తీసుకువెళ్లాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, జిల్లా క్రీడా, యువజన శాఖాధికారి పరంధామ రెడ్డి, జిల్లా సైన్స్ ఫెయిర్ అధికారి చలపతిరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, మైనింగ్ కళాశాల ప్రిన్సిపల్ జగన్మోహన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ లను సన్మానించిన పిఆర్టియు నాయకులు

## నూతన ఎంఈఓ గా ఉండేటి ఆనంద్ కుమార్ బాధ్యతలు స్వీకరణ..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** అన్నపురెడ్డిపల్లి మండల విద్యాధికారిగా నియమితులైన ఉండేటి ఆనంద్ కుమార్, బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులైనటువంటి ఆయనను మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టడంతో మండల పిఆర్టియు మండల కమిటీ తరఫున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎంఈఓ మాట్లాడుతూ మండల విద్యాధికారిగా నియమించినందుకు చాలా సంతోషకరంగా ఉందని, మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన భోజనం, ఉపాధ్యాయ సమయపాలనపై దృష్టి సాధించి, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏ సమస్య ఉన్న సకాలంలో పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేస్తానని అన్నారు.చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు సుదీర్ఘంగా ఎంఈఓ గా పనిచేసే ఉత్తమ అవార్డు పొందిన సత్తెనపల్లి సత్యనారాయణ పెనుబల్లి మండలం మండల విద్యాశాఖ అధికారిగా బదిలీపై వెళ్ళటంతో ఆయనను పిఆర్టియు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వరావు, మండల అధ్యక్షులు జయకర్, ప్రధాన కార్యదర్శి ధారావత్ రమేష్, నాయకులు చల్లా భాస్కర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గాయపడిన క్షతగాత్రులకు కిమ్స్‌లో ఉచిత వైద్యం : ఎమ్మెల్యే జారే





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల పరిధిలోని బూరుగుంపు గ్రామ శివారులో మంగళవారం పిడుగుపాటు గురై తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు ఖమ్మం కిమ్స్ ఆస్పత్రిలో ఉచిత వైద్యం అందిస్తున్నామని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ తెలిపారు. మండలంలో పిడుగు పడి ఇద్దరు మృత్యువాత పడిన విషయాన్ని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ,సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి క్షతగాత్రులను ఖమ్మంలోని కిమ్స్ ఆస్పత్రికి తరలించాలని మంత్రి పొంగిలేటి ఆదేశించినట్లు ఎమ్మెల్యే జారే తెలిపారు. ఈ క్రమంలోనే పూర్తిగా కోలుకునే వరకు ఉచిత వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించినట్లు తెలిపారు. ఈ దిశలోనే పిడుగుపాటుకు మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందేలా చేస్తానని ఎమ్మెల్యే జారే తెలిపారు.

# మానవత్వం చాటుకున్న చేయూత ట్రస్ట్..



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీ భత్తుల నగర్ గ్రామంలో గత మూడు రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో సోడీ వెంకటేష్ అనే గిరిజన నిరుపేదకు చెందిన పూరి ఇల్లు పూర్తిగా దగ్ధం అయింది.వెంకటేష్ దీనస్థితిలో మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన చేయూత ట్రస్టు దృష్టికి రాగానే బుధవారం రేకులు ఇల్లు నిర్మాణానికి రూ 5000 ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన భత్తుల నగర్ గ్రామం కావడంతో అతనిది అతి నిరుపేద కుటుంబం కావటంతో మరికొంద దాతలు ముందుకు వస్తారని చేయూత ట్రస్ట్ ఆకాంక్షించారు. సర్వం కోల్పోయి కట్టుబట్టలతో నిలబడ్డ ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు అందించాలని కోరారు. చేయూత ట్రస్టు ప్రధానంగా విద్య వైద్య రంగాలను ఎంచుకొని అతి నిరుపేద కుటుంబాలకు అండగా నిలబడుతూ మండలం కాకుండా ఇతర మండలాల్లో కూడా సహజ సహకారాలు అందిస్తూ ముందుకెళ్తుందని ట్రస్ట్ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కైఫ్ నాగిరెడ్డి, జక్కిరెడ్డి మల్లారెడ్డి, గాది నర్సిరెడ్డి ,కె.వెంకటేశ్వర్లు, శనగా మల్లేశ్వరరావు, కామిరెడ్డి వెంకటరెడ్డి, బిజ్జం వెంకటరామిరెడ్డి, తమ్మినేని శ్రీనివాసరావు, బాలు, చేతుల వాసు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఈ నెల 22 వ తేదీన హైదరాబాద్ లో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొని ప్రతిభ చాటారు. పాఠశాల విద్యార్థులు కార్తీక్, రోష్ని(5వ తరగతి), ధను శ్రీ(4వ తరగతి) కటాస్ విభాగంలో గోల్డ్ మెడల్స్, హేమ రుద్రిక (5వ తరగతి), భవిష్య సింధు (4వ తరగతి), లక్ష్మీధర్ (4వ తరగతి) కటాస్ విభాగంలో సిల్వర్ మెడల్స్, నిహాల్, ఉద్వితలు బ్రాంజ్ మెడల్స్ సాదించి రికార్డ్ సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏజీఎం జయ ప్రకాష్, హై స్కూల్ కో– ఆర్డినేటర్ వెంకట్, ప్రిన్సిపాల్ రమ్య, ప్రైమరీ ఇన్చార్జ్ స్వర్ణలత, కరాటే మాస్టర్ పవన్ రెడ్డి విజయం సాధించిన విద్యార్థులను, పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# ఐఎఫ్టియు మహా హైదరాబాద్ ధర్నాకు మండలంలో విస్తృత ప్రచారం



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్).** ఈ నెల 30న రెండు ఐఎఫ్టుయు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే మహా హైదరాబాద్ ధర్నాను జయప్రదం చేయాలని అధిక సంఖ్యలో పాల్గొనాలని మండలంలోని ఒడ్డుగూడెం, ముకుందాపురం,రొంపేడులలో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ, హమాలీ వర్కర్లతో పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరింపజేశారు. అనంతరం ఐఎఫ్టియు అనుబంధ సంఘమైన తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి,తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జటంగి వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమం పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేసి కనీస వేతనం నెలకు రూ 26 వేలను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు ఆర్ మోహన్ రావు, మండల అధ్యక్ష కార్యదర్శులు రామిశెట్టి నరసింహారావు,తొగర సామెల్, హమాలీ ఫెడరేషన్ జిల్లా నాయకులు తొండల సర్వయ్య, నాయకులు ఎగ్గి విజయకుమార్, కుంజ శ్రీను, ఆర్కే, ముత్యాల సుధాకర్, రామ నరసయ్య, మంద శ్రీధర్, ఈసాల రంజిత్,పడిగా కోటి, నరసింహారావు,శ్రీను,ప్రకాష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు మృతి చెందిన పార్థివ దేహాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకుడు ముళ్ళపూడి

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండలపరిధిలో మంగళవారం పిడుగు పాటుకు మృతి చెందిన సున్నం అనూష, కట్టం నాగ శ్రీ పార్థివదేహాలను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు సందర్శించి మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా పార్థివ దేహాలకు ఘనంగా నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో జారే యువ సేన నాయకుడు కాకా రమేష్, తదితరులు ఉన్నారు.



# కస్నా తండాకు చేయుతను అందించిన యస్.బి.ఐ.టి





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఇటీవల ఖమ్మం నందు వచ్చిన వరదలలో జన జీవనం స్తంభించిన నేపధ్యంలో డోర్నకల్ మండలం కస్నా తండాను సందర్శించి వారికి అండగా నిలిచినట్లు యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రభావిత ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి సంబంధిత కుటుంబాలతో ముచ్చటించినట్లు, వారికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. యస్.బి.ఐ.టి. విద్యార్థులు మరియు ప్రముఖ ఎన్నారై సేవా సంస్థ ఆష్టా వారి సహకారంతో 300 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తిలిపారు. వరద విపత్తు సమయం నుండి తమ విద్యార్థుల సహకారంతో అన్నదానం, పుస్తక పంపిణీ మరియు ఇతర సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు వారు గుర్తు చేసారు. తమ విద్యార్థులు, ఆష్టా సంస్థతో పాటు కస్నా తండా మాజీ సర్పంచ్ రామూర్తి, వెంకన్న, బాబూరావు తో పాటు స్థానికులు సహకరించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సహకరి ంచిన విద్యార్థులకు, స్థానికులకు మరియు ఆష్టా సంస్థ ప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా. జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# అభయహస్తం లబ్ధిదారుల ఎంపిక ధ్రువపత్రాలు అందించిన

## :- కౌన్సిలర్ మాదినేని సునీత



**వైరా.సూర్యమేజర్ న్యూస్::**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత చేతుల మీదుగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలలో ఒకటైన 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ధ్రువపత్రాలను వార్డులోని లబ్ధిదారులకు బుధవారం అందించారు. పథకం లక్ష్యాన్ని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అభయ హస్తం కార్యక్రమం ద్వారా కేవలం 500 రూపాయలకే ఎల్పీజీ సిలిండర్ ను అందించాలని లక్ష్యంతో మహాలక్ష్మి పథకం అమలు చేస్తుందని ఈ పథకం యొక్క లక్ష్యం మహిళా సాధికారిత ముఖ్యంగా దారిద్రరేఖకు దిగువన ఉన్న వారిపై ఆర్థిక భారం తగ్గించడం మరియు వారికి కాలుష్య రహిత వంట మాధ్యమా నందించడం ఈ పథకం ముఖ్య లక్షణం అని మాదినేనిసునీత తెలిపారు. సబ్సిడీ మొత్తం నగదు డి.బి.టి. ఆధారిత ఆన్లైన్ బదిలీ ద్వారా మీ బ్యాంక్ అకౌంట్ లో జమ చేయబడుతుందని సిలిండర్ అందిన తర్వాత సబ్సిడీ నగదు మీ బ్యాంకు ఖాతాలో నాలుగు రోజుల్లో జమ చేయడంలో జాప్యం జరిగితే 1967 లేదా 180042500333 ఫోన్ నెంబర్ సంప్రదించాలని లబ్ధిదారులకు ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మరియు మున్సి పాలిటీ బిల్ కలెక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

# లాభాపేక్ష లేకుండా జనరిక్ మందులు పంపిణీ

## -ఖమ్మం మెడికల్ హబ్‌లో బి.వి.కే,వి.వి.సి మరో ముందడుగు

## -ట్రస్ట్ ల ఆధ్వర్యంలో త్వరలో ప్రజలకు మరింత చేరువగా మెడికల్ సేవలు





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం నగరంలో సామాన్య ప్రజలకు అందుబాటులో వుండే విధంగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా, నాణ్యత కలిగిన జనరిక్ మెడిసిన్స్ ను పంపిణీ చేయడానికి మాత్రమే మెడికల్ షాపు ప్రారంభం చేస్తున్నట్లు వి.వి.సి,బి.వి.కే ట్రస్ట్ ల చైర్మన్ లు వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, నున్నా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. (వి.వి. సి)వంకాయలపాటి వీరయ్య చౌదరి ,(బి.వి.కే)బోడేపూడి వెంకటేశ్వరరావు కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం వైరా రోడ్ డాక్టర్ సత్యనారా యణ హాస్పిటల్ కాంప్లెక్స్ లో నూతన జనరిక్ మందుల షాపు ను వంకాయలపాటి ద్రౌపది, రాజేంద్రప్రసాద్, నున్నా నాగేశ్వరరావు లు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో జనరిక్ మందుల షాపు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షణ కోసం, శరీరంపై ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా , లాభాపేక్షణ లేకుండా తక్కువ ధరలకు, నాణ్యత కలిగిన మందులు ప్రజలకు అందుబాటులో వుండే విధంగా జనరిక్ మందుల షాపు ప్రారంభం చేస్తున్నట్లు పేర్కొన్నారు గత కొన్ని సంవత్సరాలుగా ఇరువురు ట్రస్ట్ ల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేశామని, కరోనా సమయంలో పలువురు చనిపోయినప్పుడు వారి కుటుంబ సభ్యులు కూడా అంత్యక్రియలకు వెనకాడితే తమ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. వరద బాధితులకు సహాయం చేయ డంలో, ఆపద సమయంలో ప్రజలకు నిజాయితీగా, చిత్తశుద్ధితో సేవా కార్యక్ర మాలు పలు నిర్వహించామని పేర్కొన్నా రు. పలు సందర్భాల్లో తాగునీరు సమస్య వచ్చినప్పుడు పెద్ద ఎత్తున వాటర్ ట్యాంక్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. పేద ప్రజలు , మిడిల్ క్లాస్ ఏరియాలో అనేక మెడికల్ క్యాంపులు పెట్టి లక్షలు విలువైన మందులు ఉచితంగా పంపిణీ చేశామని తెలి పారు. బి.వి.కే,వి.వి.సి ఆధ్వర్యంలో త్వరలో ఖమ్మం నగరంలో పేద, మధ్యతరగతి ప్రజలకు పూర్తి స్థాయిలో మరింతగా నిరం తరం వైద్య సేవలు కొనసాగించడం కోసం ఒక కార్యక్రమం తీసుకోబోతున్నట్లు తెలిపారు . రాబోయే కాలంలో రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు , వై.విక్రమ్, కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్, బాబ్జి, సి.పి.ఎం.పార్టీ నాయకులు నాయకులు వై శ్రీనివాసురావు, బోడపట్ల సుదర్శన్,ఎం. సుబ్బారావు, మాదినేని రమేష్, ఎం. ఏ జబ్బర్, పి ఝాన్సీ, వాసిరెడ్డి వీరభద్రం, శివనారాయణ, బండారు యాకయ్య, మీరా సాహెబ్,ఆర్. ప్రకాష్, రమేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి ఎంఈఓగా వెంకట్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
కామేపల్లి మండల విద్యాశాఖ అధికారిగా జి వెంకట్ పదవి బాధ్యత లు తీసుకున్నారు. ఆయనను ఎం ఎన్ఓ నాగేశ్వరరావు ఎం ఆర్ సి సిబ్బంది ఉపాధ్యాయులు స్వాగతం పలికారు.

# బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి ఘన సన్మానం

## - గ్రామపంచాయతీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన రాజేష్!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
రుక్కితండా లో పని చేసిన పంచాయతీ కార్యదర్శి లావుడియా రాజేష్ బదిలీ పై వెళ్లిన సందర్భంగా బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పం చాయతీ సిబ్బంది తో ఆయన చేసిన సేవలను కొనియాడారు. గ్రామ మాజీ సర్పంచ్ లాకావత్ బీమా శాలువా తో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ , లాకవత్ బీమా మాట్లా డుతూ గ్రామానికి నాలుగున్నర సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ అభివృద్ధే ధ్యేయంగా నిస్వార్ధంగా, నిజాయితీగా, ఎంతో గొప్ప సేవలు అందించిన ఎన లేని సేవలు అందించిన కార్యదర్శి కి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు పి విజయ్ కుమార్ పంచాయతీ గుమస్తా మల్లికార్జునరావు. సిబ్బంది వెంకటనారాయణ రవీందర్. లక్క అంగన్వాడీ టీచర్ సీరోమణి తదితరులు పాల్గొన్నారు

# లంక సాగర్ పిహెచ్సిని సందర్శించిన డిఐఓ చందు నాయక్

## - అంగన్వాడి పిల్లలకు వైద్య పరీక్షలు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
జిల్లా ఇమ్యునైజషన్ అధికారి చందు నాయక్ లంక సాగర్ పిహెచ్సి ని బుధవారం సంద ర్శించారు. డిఐఓ ఆదే శాలతో పీహెచ్సిలో ఐసిడిఎస్ అంగన్వాడీ పిల్లలకు మెడికల్ క్యాంపు నిరహించి 40 మంది పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పీహెచ్సి ఆవరణం, పరిసరాల పరిశీలించారు. ఫార్మసిస్ట్ దే సందర్భంగా ఆసుపత్రి ఆవరణంలో మొక్కలు నాటారు. ఆసుపత్రిలోని ఓపీలు, రిజిస్టర్, ఐఎల్ఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సేవలు పట్ల పలు సూచనలు చేశారు. సీజన్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా గ్రామాల్లో తరచుగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పోట్టెమ్మ, ఏ సి డి పి ఓ మహర్నిశ బేగం, సుగుణ, దేవి, బి. నాగేశ్వరరావు, ఎస్.కె బసిరుద్దీన్, అనురాధ, మల్లేశ్వరి, రాజ్యలక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుడికి కల్యాణ లక్ష్మి చెక్కు అందుచేత



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

కల్యాణ లక్ష్మి చెక్కుని స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదా రులకు అందించారు. పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామ ంలో గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న భుఖ్య పూజిత కల్యాణ లక్ష్మి నగదుని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట నాగమయ్య దయానంద్ చొరవతో మంజూరు కాబడింది. వి య్యం బంజర కాంగ్రెస్ నాయకులు గోగినేని రమేష్, ఆచంట శ్రీనివాస్ రావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతొట్టి కాంతయ్య, బుక్యా రాజబాబు లబ్ధిదారుడు వధువు భూక్యా పూజిత తండ్రి నాగరాజు కి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద లకు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# వరద బాధితులకు మేము సైతం

## - రూ,53 వేలు వితరణ

## - కొంత నగదు కొంత పైకం వితరణ



కల్లూరు సూర్య మేజర్ న్యూస్

సెప్టెంబర్ 25 :

మండల పరిధి పెద్దకోరుకొండి విచారణ పరిధిలోని 5 గ్రామాలు పెద్ద కోరుకొండి చిన్న కోరుకొండి చెన్నూరు ఎర్రబోయినపల్లి తాళ్ళూరు వెంకటాపురం ఆర్ సి ఎం క్రైస్తవ సంఘాల వారు రూ,53000 వేల విలువ చేసే కొంత నగదు కొంత బియ్యం, వస్త్రాలు దుప్పట్లు, డ్రస్సు లు ,పెద్ద కోరుకొండి విచారణ క్రైస్తవులు మత గురువులు స్టీఫెన్ తో పాటు మరియు దళ సభ్యులు క్రైస్తవ లు సంఘ పెద్దలు ఖమ్మం ఆర్సిఎం పీఠాధిపతులు సగిలి ప్రకాష్ కు బుధవారం అందజేశారు. ఖమ్మం పీఠాధిపతులు వారిని అభినందించారు.

# ఎర్రుపాలెం మండల విద్యాశాఖ అధికారిగా మురళి



ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :- మండల విద్యాశాఖ అధికారిగా బి.మురళి మోహనరావు బుధ వారం బాధ్యతలు చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ శక్తి వంచన లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను పాఠశాలలను పర్య వేక్షిస్తానని అన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యా హ్న భోజనాన్ని పరిశీలిస్తానని ప్రతిరోజు పాఠశాలలకు గైర్హాజరు కాకుండా, ఎక్కడ ఇటువంటి డ్రాప్ అవుట్స్ లేకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు సహాయ, సహకారాలతో ముందుకు వెళ్తానని అన్నారు.

# ఎన్ఎస్పీ భూమిని ఆక్రమించిన పేదలు

## -పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

## -సిపిఐ(ఎం) వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం డిమాండ్.



వైరా.సూర్యమేజర్ న్యూస్ః-

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములు, ఖాళీస్థలాలు, ఎన్ఎస్పీ కాలువల భూములను గుర్తించి పేదలకు ఇండ్ల పట్టాలి ఇవ్వాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. బుధవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ఎన్ఎస్పి సాగర్ కాలువ స్థలాన్ని ఇండ్లు లేని పేద ప్రజలు ఆక్రమించుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్పీ కాలువ ప్రాంతాన్ని భూక్యా వీరభద్రం సందర్శించి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ఒక్కరికీ కూడ ఇండ్ల స్థలాలు ఇవ్వాలేదని అన్నారు. దీర్ఘకాలికంగా వైరా మున్సిపాలిటీలో ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం వలన ఒకే ఇంట్లో మూడు, నాలుగు కుటుం బాలు ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం చెందిందని, ప్రకృతి వనం పేరుతో ఎన్ఎస్పీ భూముల్లో మొక్కలు నాటి గాలికి వదిలేశారని, నాటిన మొక్కలను కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శి ంచారు. ఇప్పుడైనా వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే స్పందించి శాంతినగర్ లోని ఎన్ఎస్పి భూములను, మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములను సర్వే చేసి నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల్లో పేదలతో గుడిసెలు వేయించి ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల మోహన్ రావు, స్థానిక ప్రజలు గుగులోత్ దుర్గా భాను, తేజావత్ రవి, బాణోత్ వెంకటేష్, గుగులోత్ లల్లి, ధారావత్ శారద, రాద పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సువర్ణవకాశం

## -దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులు పంపిణీ

## - ఆర్టీసీ 50 శాతం, శ్రీ రాజ సాయి మందిరం 50 శాతం రాయితీలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

అర్హులైన దివ్యాంగులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించనున్నారు. దివ్యాంగులకు ఉచిత బస్ పాస్ మేళ పెనుబల్లి మండలం వియం బంజర గ్రామం లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల శ్రీ రాజ సాయి మందిరం నందు 50శాతం రాయితీతో కూడిన బస్సు పాసులను దివ్యాంగులకు గురువారం ఉచిత ంగా అందించనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ఒక ప్రకటన తెలియజేశారు. శ్రీ రాజ సాయి మందిరం నిర్వాహకులు జన్నారెడ్డి నరసిం హారెడ్డి ఆర్థిక సహకారంతో అర్హులైన దివ్యాంగులు ఆర్టీసీకి చెల్లిం చవలసిన 50 శాతం నగదుని శ్రీ రాజ సాయి మందిరం చైర్మన్ జన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి చెల్లించి పూర్తి రాయితీతో కూడిన ఉచిత బస్సు పాస్ లను అందించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ పాసులతో పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, డీలక్స్ బస్సులలో 50% రాయితీతో ప్రయాణిం చవచ్చునని, మండల పరిధిలోని అర్హులైన దివ్యాంగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి తెలిపారు.

# గురుకులాల సమస్యలు పరిష్కరించాలి

## -మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెమోరాండం సమర్పణ

## -టీఎస్ యుటిఎఫ్, జేఏసీ మధిర శాఖ



మధిర, సూర్య మేజర్ న్యూస్:

గురుకుల విద్యాలయాల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో 25 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్.నాగూర్ వలి (టీఎస్ యుటిఎఫ్, జేఏసీ మధిర శాఖ )ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.ఈ వినతి పత్రములో గురుకుల పాఠశాలలు, విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల సమస్యలైన సొంత భవనాలు విద్యార్థుల మెస్ చార్జీల పెంపు, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణాలు అన్ని గురుకులాల పాఠశాలల బోధన సమయాన్ని 9 గంటల నుండి 4.30 వరకు మార్పు, ఉపాధ్యాయుల ప్రమోషన్లు 70:30 నిష్పత్తిలో ఇవ్వాలని, , 317 జీవో ద్వారా ఇతర జోన్లకు కేటాయించబడ్డ వారిని సొంత జోనులకు కేటాయింపు చేయాలని, ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ స్టాఫ్ నర్స్ లకు పదోన్నతి సౌకర్యం కల్పించాలని, అన్ని సొసైటీలకు కలిపి కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, కామన్ స్టాఫ్ ప్యాటర్న్ ఏర్పాటు చేయాలని హాలిడే డ్యూటీ చేస్తున్న వారికి వీక్లీ ఆఫ్ ఇవ్వాలని తదితర అంశాలను వినతి పత్రంలో పొందుపరిచారు.వినతిపత్రం సమర్పించిన వారిలో టీఎస్ యుటిఎఫ్ మైనారిటీ గురుకుల వింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి. దామోదర్, టిఎస్ యు టి ఎఫ్ బీసీ గురుకులాల రాష్ట్ర కార్యదర్శి సురేష్, సోషల్ వెల్ఫేర్ గురుకులాల రాష్ట్ర కార్యదర్శి కె. సాంసన్, మధిర ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ రావిరాల లక్ష్మణరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు అనుమోలు కోటేశ్వరరావు, మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు ఏ వినోద రావు ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ గురుకుల విద్యార్థుల, ఉపాధ్యాయుల మరియు పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం దశలవారి పోరాటాలను టీఎస్ యుటిఎఫ్- గురుకుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఈ పోరాటాలలో భాగంగా మొదటి దశ 18,19 తేదీలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు నిర్వహించామని, రెండవ దశగా జిల్లా కలెక్టర్ కి, స్థానిక ఎమ్మెల్యేలకు వినతి పత్రాల ద్వారా సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళు తున్నామని, ఈనెల 28వ తేదీన హైదరాబాదులో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు, కావున గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను సానుకూల దృష్టితో ఆలోచించి ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మధిర మండల శాఖ అసోసియేట్ అధ్యక్షులు ఇబ్రహీం, ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ స్కీం కన్వీనర్ మల్ల రాజు, డి.రమేష్, మైనారిటీ గురుకులాల వింగ్ బాధ్యులు యండి రఫి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రజిత, రంగ, నాగజ్యోతి, శాంతి,ఎల్ రవికుమార్, ప్రభాకర్, ఎం రవికుమార్, పవన్, క్రాంతి, ఖాజా సబీ, నాగేశ్వర రావు, అజీజ్, కృష్ణారావు, అంజయ్య గౌడ్, మోషే, నరేష్, శరత్, అనిల్, మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాల పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు దిశగా చర్యలు



**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -డంప్ షెడ్ లకు వెంటనే సిసి రోడ్లు వేయించాలి**

**-తడి, పొడి చెత్త సెగ్రిగేట్ చేసేందుకు సంపూర్ణ ప్రణాళిక రూపొందించాలి**

**-పారిశుధ్య సిబ్బందిని క్షేత్రస్థాయిలో సంపూర్ణంగా వినియోగించాలి**

**-మున్సిపాలిటీల అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్ 25:**

పట్టణాల పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మున్సిపాలిటీల అభివృద్ధి, పరిపాలనలో ప్రాధాన్యతలను ముందుగా గుర్తించాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణపై ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పారిశుధ్య అంశంలో గ్రిప్ కొంత కోల్పోతున్నామని, పట్టణాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు లేవని కలెక్టర్ పేర్కొన్నారు. పట్టణాల ఎంట్రీ, ఎగ్జిట్ వద్ద చెత్త ఉంటే మనం ఎంత ప్రయత్నం చేసినా పట్టణ పారిశుద్ధ్యానికి మంచి పేరు రాదని కలెక్టర్ తెలిపారు. డంప్ షెడ్ పై అధికారులు శ్రద్ధ వహించాలని, భూమి అందుబాటులో ఉంటే వెంటనే డంప్ షెడ్ కు సిసి రోడ్డు వేయాలని, భూమి లేని పక్షంలో భూ సేకరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మున్సిపాలిటీ నుంచి రోజుకు ఎంత చెత్త వస్తుందో అంచనాలు రూపొందించాలని, దీనికి అనుగుణంగా డంప్ షెడ్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. డంప్ షెడ్ వద్ద సెగ్రిగేషన్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఇంటి నుంచి డంప్ యార్డ్ వరకు తడి, పొడి చెత్త సెగ్రిగేట్ చేసేందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు నిరంతరం అవగాహన కల్పన, క్షేత్ర స్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించిన తర్వాత క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు మొదలగు వివిధ వర్గాలకు చెందిన ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. పట్టణాల్లో చెత్త అధికంగా ఉండే స్పాట్స్ లలో 15 స్పాట్స్ ను గుర్తించి వాటిని ముందుగా శుభ్రం చేయాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలలో మనం చేస్తున్న పనిని ప్రజలకు తెలిసేలా చూడాలని, శుభ్రం చేసిన ప్రాంతాల ఫోటోలు శుభ్రం చేయడానికి ముందు, తర్వాత తీసి వాటిని ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణాల్లో ఉన్న వ్యాపార, వాణిజ్య సంస్థల చెత్త తొలగింపుకు వారితో సమన్వయం చేసుకుంటూ ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని అన్నారు. పట్టణాల్లోని పారిశుద్ధ్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో వంద శాతం రెగ్యులర్ గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అటెండెన్స్ పక్కాగా పర్యవేక్షించాలని, ప్రతి ఒక్కరికి నిర్దిష్ట బాధ్యతలు అప్పగించాలని అన్నారు. జిల్లాలో ఉన్న 3 మున్సిపాలిటీలు, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పన్ను వసూలు పై శ్రద్ధ వహించి పూర్తి స్థాయిలో చేయాలని, అదే విధంగా స్థానిక పరిస్థితుల ఆధారంగా వాణిజ్య వ్యాపార సంస్థల ప్రాపర్టీ టాక్స్ రివాల్యుయేషన్ చేయాలనీ కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు టి.యూ.ఎఫ్.ఐ.డి.సి, డి.ఎం.ఎఫ్.టి, పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి నిధులు, ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతినీ అదనపు కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు రవి బాబు, అహ్మద్ షఫీఉల్లా, వేణు, మెప్మా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, సౌకర్యాల ప్రతిపాదనలు సమర్పించాలి**

**-జిల్లా ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, ఏఎంసి, జనరల్ వార్డులు, వెయిటింగ్ హాల్, ఐసియూ, ఫార్మసి, మెడికల్ రూమ్ లు, ఓపి, ఫిజియోథెరపి రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో కలెక్టర్ మాట్లాడి, అందుతున్న సేవలు, ఆస్పత్రిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాల, సౌకర్యాల గురించి ప్రతిపాదనలు త్వరగా అందించాలని కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రిలో రోగులకు అందించే పౌష్టికాహారం, భోజనం రుచికరంగా, పౌష్టికాహారంతో కూడుకున్నదై ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో మందుల రికార్డులు, ఇతర రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలోని ఆర్.ఓ.బి. ప్లాంట్ నిర్వహణ వివరాలు తెలుసుకున్న కలెక్టర్ అవసరాల మేరకు నూతన ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. టూ వీలర్ పార్కింగ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగికి వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, టాయిలెట్ మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్డిఎస్ కమిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, సీఎస్ఆర్ఎంఓ డా. కళావతి బాయి, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనులకు సహకరించాలి...

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-భూ సేకరణలో నష్టపోతున్న బాధితులకు ప్రభుత్వం చే మెరుగైన నష్టపరిహారం.. జిల్లా కలెక్టర్**

**-నేషనల్ హైవే భూసేకరణ బాధితులతో సంధి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్ 25:**

అభివృద్ధి పనులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నేషనల్ హైవే ప్రాజెక్ట్ భూ సేకరణ బాధితులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. చింతకాని మండలం కోదుమూరు, బస్వాపురం, కొనిజర్ల మండలం మునగాల, గోపతి, వైరా మండలం సిరిపురం, సోమవరం, పెనుబల్లి మండలం చింతగూడెం గ్రామాల్లో సేకరణ చేసే భూ యజమానులతో కలెక్టర్ నష్టపరిహారం పై చర్చించారు. భూ సేకరణ కు అవార్డ్ పాస్ చేసినట్లు, ప్రభుత్వ పరిధిలో ఉన్న మెరుగైన పరిహారం అందజేయుటకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. హైవే తో మిగులు భూములకు డిమాండ్ పెరుగుతుందని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం అందించేలా ప్రత్యేక కోర్సు

**– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**–ఆంగ్ల భాష కోర్సు అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం,సూర్య బ్యూరో సెప్టెంబర్ 25:**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం అందించేలా ప్రత్యేక కోర్సు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 6వ, 7వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల భాష కోర్సు అమలుపై కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆంగ్ల భాష పరిజ్ఞానం పెంపొందించేందుకు అమలు చేస్తున్న ఆంగ్ల భాష కోర్సులో గమనించిన అంశాలను అధికారులు వివరించారు.



ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఆంగ్ల భాష పరిజ్ఞానం, ఆంగ్ల భాషలో మాట్లాడటం రావాలనే సంకల్పంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల భాష కోర్సు అమలు చేస్తున్నామని, ముందస్తుగా 16 ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసుకుని, అందులో ఉన్న ఇంట్రాక్టివ్ ప్యానల్స్ ద్వారా ఆడియో, వీడియో వినియోగిస్తూ పిల్లల్లో ఆంగ్ల భాష పరిజ్ఞానం పెరిగేలా ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి రోజూ 6వ, 7వ తరగతి విద్యార్థులకు 30 నిమిషాల పాటు ఇంటరాక్టివ్ ప్యానల్స్ ద్వారా ఆంగ్ల భాష కోర్సు బోధన చేస్తున్నామని అన్నారు.

పిల్లల పరిజ్ఞానం ప్రకారం బిగినర్, ఇంటర్మీడియట్, ప్రోఫిషియంట్ మూడు క్యాటగిరీలుగా విభజించామని అన్నారు. ప్రతి విద్యార్థి ఆంగ్లం చదవడం, రాయడం, మాట్లాడటం రావాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఏఎంఓ రవి, ప్రాజెక్ట్ అధికారి రామకృష్ణ, ఆంగ్ల ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం విలువ తెలుసుకుందాం..... ప్రమాదాలను నివారిద్దాం

**– జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**





**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) –**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతిఒక్కరు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. ఐడిఓసిలోని సమావేశ మందిరంలో రోడ్డు భద్రతపై జిల్లా స్థాయి అధికారులతో బుధవారం సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పి రోహిత్‌రాజ్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ప్రతిఒక్కరి ప్రాణం ఎంతో విలువైందని ప్రమాదాలు జరిగినా... ప్రాణాలు కోల్పోయినా... ఆ కుటుంబం పడే బాధలు వర్ణాతీతం అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల ఏ ఒక్కరికి ప్రాణ నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాల వివరాలను నమోదు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల గురించి పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్లపై కేజీ వీల్స్ తిరగకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారి చుట్టుపక్కల గ్రామాల్లో పోలీసు కళాబృందాలు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ఫస్ట్ రెస్పాండర్‌గా ఉండేందుకు జాతీయ రహదారుల పక్కన ఉండే పెట్రోల్ బంక్‌లు, దాభాల్లో పనిచేసేవారికి, యువతకు ప్రధమ చికిత్స, సిపిఆర్‌పై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. అటవీప్రాంతం ఉన్న రోడ్డు మార్గంలో నెమ్మదిగా వెళ్ళేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఓవర్ లోడింగ్‌తో వెళ్ళే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణశాఖాధికారి సదానందంకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో పంచాయితీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తానాజీ, జిల్లా వైద్యాశాధికారి భాస్కర్‌నాయక్, డిసిహెచ్‌ఓ రవిబాబు, కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ దేవేందర్‌గౌడ్, కొత్తగూడెం కమీషనర్ శేషాంజన్ స్వామిలతో పాటు పాల్వంచ, ఇల్లందు, మణుగూరు మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ మండల విద్యాశాఖ అధికారిగా 'దామాల'



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
మండల విద్యాశాఖ అధికారిగా దామాల పుల్లయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని ఏళ్లుగా పర్మినెంట్ ఎంఈఓ లేక ఇంచార్జ్ లే పర్యవేక్షణ చేశారు. ఇంతకు ముందున్న ఎంఈఓ తమ్మారపు వెంకటేశ్వరరావు వైరా ఎంఈఓ గా పని చేస్తూ బోనకల్ ఇంచార్జ్ ఎంఈఓ గా వ్యవహరించారు. ఇప్పుడు బోనకల్ పర్మినెంట్ ఎంఈఓ గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తానన్నారు. నిత్యం ప్రభుత్వ పాఠశాలలను పరివేక్షిస్తానని అన్నారు. మండలంలో ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తానని మరియు విద్యార్థులలో పౌష్టికాహార లోపాన్ని తగ్గించి నాణ్యమైన ఆహారాన్ని వారికి అందేలా ప్రభుత్వం చేపడుతున్న మెనూ ప్రకారం సక్రమంగా అందేలా చూస్తానని ఆయన తెలిపారు. విద్యా వ్యవస్థ పై ప్రత్యేకంగా ఉంచి ప్రభుత్వం చేపట్టే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలుపరిచేలా తమ వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఎక్కడ ఇటువంటి డ్రాప్ అవుట్స్ లేకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అధికారులను సిబ్బందిని కలుపుకుంటూ విద్యాభివృద్ధికి పాటుపడతానని ఆయన తెలిపారు.

# వరద బాధితులకు సిరి సీడ్స్ ఆర్థిక సహాయం



**సూర్య ప్రతినిధి ఖమ్మం**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు సిరి సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిన మురళీకృష్ణ, వివేకానంద్ అరిమిల్లి రాకేష్ రెడ్డిలు ఖమ్మం వరద బాధితుల సహాయార్థం ఐదు లక్షల రూపాయల చెక్కును అందించారు. హైదరాబాదులోని సచివాలయంలో బుధవారం మంత్రి ని కలసి అందించారు ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ వరద ముంపు బాధ్యత ప్రాంతాల వారికి సిరి సీడ్స్ తమ వంతు సహాయం అందజేయడం అభినందనీయం అన్నారు.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి..

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**–నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, సెప్టెంబర్ 25:సూర్య ప్రతినిధి**
ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరా లను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

# పాము కాటుకు గురైన దివ్యాంగ బాలుడు

**– దివ్యాంగ బాలుడు పాము కాటుకు గురయ్యాడు.**



**పెనుబల్లి-సూర్య (మేజర్ న్యూస్):**
పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన గంగిరెద్దుల ఆడించేవారు విఎం బంజర్ లో గుడారాలు వేసుకొని తాత్కాలికంగా నివాసముంటున్నారు. మూగ చెవిటి, నడవలేని దివ్యాంగుడు పంకు రాంబాబు బస్టాండులో విఎం బంజర్ సెంటర్లో భిక్షాటన చేస్తుంటాడు. బుధవారం రాత్రి ఇంటికని వెళుతూన్న సమయంలో బహిర్ భూమికి వెళ్ళగా ప్రాము కరిచిందని ఇంటికి వెళ్లి సైగలతో కుటుంబ సభ్యులకు తెలియపరచడంతో కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం 108 లో అంబులెన్సులో ఖమ్మం తరలించారు.

## కేజీబీవీని తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- తిరుమల పాలెం మండల కేంద్రంలోని కేజీబీవి ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య బుధ వారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల పరిసర ప్రాంతాలను తరగతి గదులను సందర్శించారు. కళాశాలలో విద్యాబోధన సంబంధిత అంశాలను విద్యార్థుల వద్ద అడిగి తెలుసుకున్నారు. అలానే మధ్యాహ్నం పూట విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయం మెనూ పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు అన్ని సక్రమంగా అందేలా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకో వాలని విద్యార్థులకు చెప్పారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థు లకు కళాశాలలో ఎదురవుతున్న ఇబ్బందులు, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, చదువు పట్ల విద్యార్థులు కనబరుస్తున్న శ్రద్ధ వంటి వాటిపై ఆరాతీశారు. విద్యార్థు లకు క్రమ తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్. ఏం ఈ ఓ. మూడు శ్రీనివాస్. మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారామరెడ్డి .కే జీ బీ వి కళాశాల ప్రిన్సిపల్. రమాకుమారి. కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 24 వ డివిజన్‌లో బి.జే.పి సభ్యత్వ నమోదు కార్యక్రమం



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): ఖమ్మం నగరంలోని 24 డివి జన్ పాకబండ బజార్ నందు బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంటింటికి తిరిగి చేయించడం జరిగింది. బిజెపి సీనియర్ నాయకులు రుద్ర ప్రదీప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొండపల్లి శ్రీధర్ రెడ్డి, రుద్ర ప్రదీప్ మాట్లాడుతూ, బిజెపి సభ్యత్వం ఇంటింటికి తిరుగుతూ ప్రతి మనిషికి మొబైల్ ఆన్లైన్ ద్వారా అందించడం జరిగింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం సంబంధించిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వారందరికీ అవగాహన కల్పించారు.సంక్షేమ పథకాలు అభివృద్ధి దేశ రక్షణ బీజేపీ ప్రభుత్వంతోనే నరేంద్ర మోడీ సారధ్యంలోనే సాధ్యమని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించినటువంటి ఎక్కువ సభ్యత్వాలు కలిగినటువంటి పార్టీ బిజెపి పార్టీ అటువంటి పార్టీలో సభ్యత్వం తీసుకున్నందుకు ప్రజలందరూ కూడా స్వతహాగా ఇష్టపడి సభ్యత్వం తీసుకోవటం చాలా సంతోషకరం. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మారుతి వీరభద్ర ప్రసాద్ ,రుద్ర ప్రతాప్ ,కమటం శ్రీనివాస్, బండ్ల రీజన్ ప్రతాప్, మొరం సూర్యనారాయణ , షేక్ సైదావలి , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన కుటుంబాలను ఆదుకోవాలి

**- బ్యాంకు రుణాలు, కరెంటు మోటారు, బోరు సౌకర్యం కల్పించాలి**

**- ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా వినతి పత్రం అందజేత**





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... గిరిజనులకు బ్యాంకు లోన్, కరెంటు మోటార్లు, బోర్లు సౌకర్యం కల్పించాలనిసిపిఎం ఆధ్వర్య లో ఎంపీడీవో కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించి ఎంపీడీవో అన్నపూర్ణకి వినతి పత్రం అందజేశారు. పెనుపల్లి మండలం విఎం బంజర్ గ్రామంలోని చలమాల సూర్యనారాయణ భవనం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. పెనుబల్లి మండలం కొత్త లంకపల్లి సుందరయ్య కాలనీ, బ్రహ్మళకుంట, గిరిజనులకు బ్యాంకు లోన్లు, కరెంటు మోటార్లు బోర్లు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి ఎంపీడీవో అన్నపూర్ణకు వినతి పత్రం అందజేశారు. సంబంధింత గిరిజనుల లిస్టులను పరిశీలన చేసి ఐటీడీఏ పిఓ కి పంపిస్తానని త్వరలోనే పెండింగ్ ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాల గురించి కూడా తెలియజేస్తానని ఆమె హామీ ఇవ్వడంతో విరమించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు మాట్లాడుతూ గిరిజనలు వ్యవసాయం చేసుకునేందుకు సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పేద గిరిజనులైన నాయక పోడు, లంబాడీ కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలను మంజూరు చేయాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు మాట్లాడుతూ, పేద గిరిజనులు అనేక సంవత్సరాలుగా అటవీ భూములను పోడు సాగు చేసుకుంటున్నారని, గత ప్రభుత్వం పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చిందని తెలిపారు. పంట పండించుకోవడానికి సౌకర్యాలు కల్పించే దానిలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. తక్షణమే పాలకులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చిరంజీవి, సిపిఎం మండల కమిటీ సభ్యులు గుడిమెట్ల బాబు, మిట్టపల్లి నాగమణి, రాజినేని మంగమ్మ, ఎన్.నాగేశ్వరి, పోతిని బుచ్చయ్య, సీతారాములు, ఆంజనేయులు, కొర్రయ్య, నల్లభోతుల భారతమ్మ, చిలక రమణ, బేతి చిట్టెమ్మ, సరస్వతి, బేతి తిరుపతమ్మ, రాజినేని రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కాపర్ వైరు చోరీతో ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయని ట్రాన్స్ఫార్మర్

**-కప్పల బంధంలో నిరుపయోగంగా మారిన ఎత్తిపోతల పథకం**

**-విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల కాపరు వైరు చోరీతో నాలుగు నెలల నుంచి పనిచేయని ఎత్తిపోతల పథకాలు**

**-విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాట్లు అధికారుల నిర్లక్ష్యం, -3 వేల ఎకరాల సాగుకు ప్రశ్నార్ధకం**

**-అద్దె ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసుకుంటున్న రైతులు, -ఇంజనీరింగ్ అధికారుల మధ్య సమన్వయ లోపం**

**-జలవనరుల శాఖ ఎస్సీకి వినతి పత్రం అందిస్తున్న బత్తుల పల్లి రైతులు**

**- లిఫ్ట్ ల పై ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు కై రైతులు ధర్నా**



కల్లూరు సూర్య న్యూస్ సెప్టెంబర్ 25 : బత్తులపల్లి గ్రామం లిఫ్టు పరిధిలో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని జల వనరుల శాఖ అధికారులను డిమాండ్ చేస్తూ కల్లూరులో బుధవారం ఆయకట్టు రైతులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా లిఫ్టు రైతు ప్రతినిధులు టి హనిమిరెడ్డి జాస్తి శ్రీనివాసరావులు విలేక రులతో మాట్లాడారు గత ఏడు నెలల క్రితం విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ లో కాపర్ వైరు చోరీ కావడంతో నాటి నుంచి లిఫ్టు పనిచేయక సాగునీరు అందని పరిస్థితి ఏర్పడిందన్నారు అధికారులకు పలుమార్లు లిఫ్టు నిర్వహా ణపై ఫిర్యాదులు చేసిన ఇంతవరకు జల వనరుల శాఖ సర్కిల్ ఇంజనీరు పట్టించుకోకుండా జాప్యం చేయటంతో సాగర్ కాల్వ ద్వారా ఆయకట్టు భూములకు సాగునీరు అందటం ప్రశ్నార్ధకంగా మారిందన్నారు బత్తులపల్లి లిఫ్టు పరిధిలో గల విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యం 400 కె.వి కాగా దాని స్థానంలో 250 కె.వి సామర్థ్యం ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తామని చెప్పున్నారని వారు తెలిపారు ఈ ట్రాన్స్ఫార్మర్ తో లిఫ్ట్ పరిధిలో ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందని పరిస్థితి ఏర్పడుతుందని వారు వాపోయారు ఎస్సి ఈ ఈ కార్యాలయాల అధికారుల మధ్య సమన్వయ లోపంతో ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటులో జాప్యం జరుగుతుందన్నారు తాము పై సమస్యను పరిష్కరించమని అధికారులను సంప్రదిస్తే ఎస్సీఈ ఈ లు పరస్పరం ఒకరిపై ఒకరు రైతులతో చెప్పి అసలు సమస్యను దాటవేస్తున్నారని రైతులు వాపోయారు ఇలా రైతులు ధర్నా అనంతరం ఎస్సీ ని కలసి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుపై నిగ్గదీసి అడిగారు ఎస్సీ ఆనంద్ కుమార్ సమాధానం పట్ల రైతులు ఒకింత అసహనం వ్యక్తం చేశారు ఏమాత్రం జాప్యం చేయకుండా లిఫ్ట్ పై విద్యుత్ సరఫ రాకు కాను నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని వారు కోరారు ఈ ధర్నా కార్యక్రమంలో లిఫ్టు రైతులు శీలం వెంకటరెడ్డి కుర్ర కృష్ణ కుర్ర రాములు, పొదిల వెంకటేశ్వర్లు వేమిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# డ్రగ్స్‌ను దరిచేరనివ్వకండి

## – ఒకటవ పట్టణ సిఐ కరుణాకర్




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) –**
డ్రగ్స్ మహామ్మరిని ఏ మాత్రం దరిచేరనివ్వవద్దని ఒకటవ టౌన్ సిఐ కరుణాకర్ సూచించారు. జిల్లా ఎస్పి రోహిత్‌రాజ్, డిఎస్పి అబ్దుల్ రెహమాన్ సూచనల మేరకు వన్ టౌన్ పరిధిలోని బస్టాండ్ ఆవరణలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్‌ని నిర్మూలించడం ప్రతిఒక్కరి బాధ్యత అని తెలిపారు. డ్రగ్స్ రవాణాపై, డ్రగ్స్ సేవిస్తున్నవారి వివరాలను పోలీసుశాఖకు అందచేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. పోలీసుశాఖకు ప్రత్యక్షంగా సమాచారం చేరవేయడానికి ఇబ్బందులు ఉంటే డయల్ 100 కు సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్ నివారణ కోసం పోలీసుశాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని ప్రజలు సైతం తమ బాధ్యతగా పోలీసుశాఖకు సహకరించాలన్నారు. యువత ఎక్కువమంది డ్రగ్స్ భారీన పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఇలాంటి మహమ్మరిని రూపుమాపేందుకు తాము సిద్దంగా ఉన్నామన్నారు. డ్రగ్స్ సేవించిన, రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, సిబ్బంది కిషన్, చారి, సలీం, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# పంజాబీ లారీ డ్రైవర్ ని ఢీకొట్టిన లారీ

## – తీవ్ర గాయాలతో పెనుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండలం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక పంజాబీ వృద్ధుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామం వద్ద ఖమ్మం వైపు వెళ్తున్న లారీని డ్రైవర్ రోడ్డు ప్రక్కన ఆపి రోడ్డు దాటుతుండగా ఖమ్మం వైపు వెళుతున్న గుర్తు తెలియని లారీ ఢీకొట్టి తీవ్ర గాయాలయ్యాయి. ఢీకొట్టిన లారీ ఆపకుండా వెళ్లిపోయిందని స్థానికులు తెలియజేశారు. చతగ్రాత్రుడుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడు పంజాబ్ రాష్ట్రం సాజిపూర్ గ్రామానికి చెందిన బల్గర్ సింగ్ గా గుర్తించారు.

# ఆర్డీవోకు వినతి పత్రం అందిస్తున్న కల్లూరు ముస్లిం మతి పెద్దలు

## – ప్రభుత్వ స్థలాన్ని ముస్లిములకు కేటాయించాలి



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 25 :**
కల్లూరు లోని జామియా మసీదు ప్రాంగణ సమీపాన గల ప్రభుత్వ పరిధిలో గల స్థలాన్ని ముస్లింల అవసరాలకు కేటాయించాలని కోరుతూ బుధవారం స్థానిక డివిజనల్ అధికారి కి మండల ముస్లిం మత పెద్దలు వినతి పత్రం అందజేశారు స్థానిక మసీదు వద్ద గల ప్రభుత్వ స్థలం నిరుపయోగంగా పడి ఉండటంతో అది షాదీఖానా అవసరాలకు ఉపయోగ పడుతుందని ముస్లిం మత పెద్దలు సయ్యద్ అలీ ఎండి హనీఫ్ ఎస్.కె యాకూబ్ అలీలు తెలిపారు గతంలో ముస్లిం అవస రాలకు నూతన షాదీఖానా నిర్మాణానికి సుమారు 7 కుంటల స్థలాన్ని కేటాయించారని దానికి అనుసంధానం గల కాళీ స్థలంలో నూతనంగా షెడ్ నిర్మాణం చేస్తుండగా అటవీశాఖ అధికారులు అడ్డుపడుతున్నారని వారు విన్నవించారు దీనికి ప్రత్యామ్నాయంగా గత రెండు సంవత్సరాల క్రితం అప్పటి కలెక్టర్ విపి గౌతమ్ మండల పరిషత్ కార్యాలయంలో తగిన స్థలాన్ని కూడా కేటాయించారని అన్నారు ఈ విషయాన్ని సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ లకు తాము తెలియపరచగా వారు సానుకూలంగా స్పందించారని వివరించారు నిరు పయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని ముస్లింలకు కేటించాలని ఎమ్మెల్యే రాగమయి డివిజనల్ అధికారి కి ఆదేశించారు అదేవిధంగా నిధుల కొరతతో నిలిచిన నూతన షాదీఖానాకు అవసరమైన నిధులు కేటాయించి పనులు పూర్తిచేసేలా తమ విజ్ఞాపనకు ఎమ్మెల్యే స్పందించడం అభినం దనీయమని ముస్లిం పెద్దలు పేర్కొన్నారు పై విధంగా ముస్లిం పెద్దల విజ్ఞాపనలకు డివిజనల్ అధికారి కూడా సదరు స్థలాన్ని కేటాయించేందుకు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు ఈ మేరకు డివిజనల్ అధికారి ని కలసిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి ఎస్కే ఉస్మాన్ ఇబ్రహీం ఎస్డి ఆయుబ్ మాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎసిఎస్‌హెచ్‌లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## – మండల బిఆర్ఎస్ నాయకులు






**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –**
మండల పరిధిలోని రామవరం వద్ద గల మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బిఆర్ఎస్ చుంచుపల్లి మండల నాయకులు అన్నారు. బుధవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపులో భాగంగా మండల పార్టీ ఆధ్వర్యంలో మాతా శిశు హాస్పిటల్‌ని సందర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ హాస్పిటల్ మొత్తం సమస్యలతో నిండిపోయిందని, వైద్యుల కొరత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కేవలం ఇద్దరు డాక్టర్లు తోటి ఇంత పెద్ద హాస్పిటల్ నడిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మందుల కొరత తీవ్రంగా ఉందని, హాస్పటల్ సిబ్బంది స్వయంగా మందులను బయట నుంచి తెచ్చుకోవాలని పేషెంట్స్‌కి చెప్తున్నారని, కరెంటు సమస్య తీవ్రంగా ఉందని తక్షణమే ఇక్కడ ట్రాన్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. నీటి సమస్య పరిష్కరించాల్సిన అవసరం ఉందని, హాస్పిటల్లో చాలా ముఖ్యమైన బ్లడ్‌బ్యాంక్ లేకపోవడం దురదృష్టకరమని, గర్భిణీలు డెలివరీ సమయంలో అత్యవసరంగా రక్తం అవసరం ఆయన ఎడల బయట బ్లడ్‌బ్యాంకులను ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్‌బ్యాంకులను సంప్రదించే పరిస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. ఇక్కడ హాస్పిటల్‌లో కావలసిన సిబ్బంది, టెక్నీషియన్లు లేకపోవడం వల్ల ప్రతి చిన్న సమస్య కోసం ఖమ్మం, వరంగల్ హాస్పిటల్‌కి పేషెంట్స్‌ని పంపిస్తున్నారని, హాస్పిటల్లో పేషెంట్స్ కోసం అందించే భోజనం పూర్తిగా నాణ్యతా లోపం ఉందన్నారు. కుళ్లిపోయిన అరటి పండ్లు పేషెంట్స్ ఇస్తున్నారని ఇలా అనేక సమస్యలతో హాస్పిటల్ మొత్తం సమస్యల నిలయంగా మారిందని, గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా గర్భిణీ, బాలింతలకు న్యూట్రిషన్‌కిట్ అందించేవారని అప్పుడే పుట్టిన శిశువులకు కెసిఆర్ కిట్ పేరుమీద పిల్లలకు అవసరమైన అన్ని వస్తువులు ఇచ్చేవారని ఆడపిల్ల




పుడితే రూ.13 వేలు, మగ పిల్లవాడు పుడితే రూ.12 వేలు ఇచ్చేవారని తెలిపారు. గర్భిణీ డెలివరీ తర్వాత హాస్పిటల్ నుండి ఇంటికి స్వయంగా అంబులెన్స్‌లో పంపించేవారని కానీ అవి ఏమి ఇప్పుడు అందడం లేదని హాస్పిటల్లో ఉన్న పేషెంట్స్ వివరించారు. అదేవిధంగా హాస్పిటల్స్ సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తూ పేషెంట్స్‌ని డబ్బులు అడుగుతున్నారని, సత్వరమే ప్రభుత్వం హాస్పిటల్ సమస్యలు పరిష్కరించాలని తక్షణమే గైనకాలజిస్టులను, పిల్లల వైద్యనిపులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సంకుబాపన అనుదీప్, మాజీ ఎంపీపీ బాదవత్ శాంతి, సీనియర్ నాయకులు రాసూరి శంకర్, మందుల జయరాజు, నవతన్, కలకోటి ఐలయ్య, బాచి, యూసుఫ్ ,రామంచి శ్రీనివాస్, బావు సతీష్, మున్ను, వసీం, శ్రీనివాస్, ఆట శ్రీకాంత్, గూడెల్లి ముఖేష్, సలిగంటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ వర్కర్లకు ప్రత్యేక వైద్య శిబిరం






**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని నర్సాపురం( రాజాపురం) గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం మండల వ్యాప్తంగా ఉన్న పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లకు ఎర్రగుంట పిహెచ్సి వైద్యాధికారి కె ప్రియాంక ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మల్టీపర్పస్ వర్కర్లందర్నీ పరీక్షించి, రక్తనామోనాలు సేకరించారు. అనంతరం సీజనల్ వ్యాధులు దృశ్య తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం తహాశీల్దారు దోమల జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి ఎంపీఓ షేక్ షబనా తపాల ఉపశాఖ అధికారులతో చర్చించి మల్టీపర్పస్ వర్కర్లకు భీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. బీమా కి సంబంధించిన దరఖాస్తులను తపాలా శాఖ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తపాలా శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారము అందించాలి



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల కురిసిన భారీ వర్షం, వరదల వలన పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ 25వేలు నష్టపరిహారము తక్షణమే ప్రభుత్వం అందించాలని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని సోంపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ సమావేశం సందర్భంగా జెండాను ఎగరవేసి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు సిపిఎం పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తుందని గుర్తు చేశారు. సోంపల్లి గ్రామంలో గత సంవత్సరం జ్వరాల వలన ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. జ్వరాలు రాకుండా ముందస్తుగా దోమల మందు ఇంటింటికి కొట్టించాలని కోరారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా నిమ్మల అప్పారావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రాయల వెంకటేశ్వరరావు, నస్కూరి నాగేశ్వరరావు, నస్కూరి నాగేంద్రబాబు ,అరవ వెంకటేశ్వర్లు ,అరవ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ స్కూల్ చుట్టూ నిల్వ నీరును తొలగించాలి- సిఐటియు



**ఇల్లందు టౌన్,సూర్య( మేజర్ న్యూస్ )–** ఇల్లందు పట్టణానికి కూత వేటు దూరం లో ఉన్న అంగన్వాడీ స్కూల్ లో చిన్న చిన్న పిల్లలు ఉన్నారు. బుధవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి అంగన్వాడీ స్కూల్ చుట్టూ మోకాళ్ళ లోతు నీరు చేరింది. అంగన్వాడీ టీచర్ సుమతీ పిల్లలను బయటికి ఎలా తీసుకెళ్ళి ఇళ్ళలోకి ఎలా పంపాలో తెలియక ఆవేదన చెందారు. ఏ దారి చూసిన నీరు భారీగా వర్షపు నీరు నిల్వ ఉండడంతో అనేక గంటలపాటు చిన్నపిల్లలు నీటిని దాటలేక నానా ఇబ్బందులు పడవలసి వచ్చింది. ఈ విషయమై అనేక సార్లు గ్రామ పంచాయితీ సర్పంచ్, కార్యదర్శికి, అంగన్వాడీ అధికారులకు చెప్పినా ఈ సమస్య పరిష్కారం కాలేదని ఆమె వాపోయారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి మాట్లాడుతూ ఈ సమస్యపై అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలి - ఎమ్మెల్యే





**టేకులపల్లి, సూర్య ( మేజర్ న్యూస్)–** చిన్నారులకు అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించి తల్లి పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అంగన్వాడి కేంద్రాలపై ఉందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. టేకులపల్లి మండలం బోడు గ్రామంలోని రైతు వేదికలో బుధవారం ప్రాజెక్ట్ లెవెల్ ప్రోగ్రాంలో పోషణ మహా కార్యక్రమం ఐసిడిఎస్ టేకులపల్లి సిడిపిఓ కేఎం తార ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సీమంతాలు అన్నప్రాసన కార్యక్రమాలకు ఎమ్మెల్యే పాల్గొన్నారు. సమతుల్య ఆహారం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అర్హులైన తల్లులచే అంగన్వాడి కేంద్రం లో జరిగే ప్రీస్కూల్ కార్యక్రమాలు ఉచిత భోజనం గురించి ప్రాజెక్టు అధికారి తార వివరించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి తాసిల్దార్ నాగ భవాని ఎంపీడీవో రవీందర్రావు సులానగర్ పీహెచ్సీ సిహెచ్ఓ హెల్త్ సూపర్వైజర్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు తల్లులు పాల్గొన్నారు.

# జోనల్ క్రీడల్లో మైనార్టీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్)–** జోనల్ స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో స్థానిక ముస్లిం మైనార్టీ బాలికల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దమ్మపేటలో జరిగిన జోనస్ స్థాయి క్రీడా పోటీల్లో అథ్లెటిక్స్ లో 10 పతకాలు సాధించగా కబడ్డీ, కోకోలో కూడా బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా జోనల్ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినిలను ప్రిన్సిపాల్ సంగీత బుధవారం ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా ఇటీవల మండల స్థాయిలో జరిగిన పోటీల్లో కూడా మైనార్టీ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఇదే స్ఫూర్తితో జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని, మంచి ప్రతిభ కనబరచాలని ప్రిన్సిపాల్ అన్నారు. అదేవిధంగా శిక్షణ ఇచ్చిన పిఇటిని కూడా అభినందించారు.

# దేశంలో అన్నివర్గాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

### జిల్లా బిజెపి నాయకుల పిలుపు



**అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్)–** దేశంలో అన్ని వర్గాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని జిల్లా సభ్యత్వ నమోదు ప్రభారి శ్రీవర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కెవి రంగాకిరణ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో అశ్వారావుపేటలో పార్టీ మండల అధ్యక్షుడు బండారు చందు అధ్యక్షతన బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యాచరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమని అన్నారు. దేశాభివృద్ధి కోసం బిజెపి పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదులో పార్టీ అధిష్టానం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక సభ్యత్వాలు నమోదును చేసిన అశ్వారావుపేట మండల అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్ను ప్రత్యేకంగా అభినందించారు. లక్ష్యాన్ని మించి పనిచేస్తేనే భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అన్నారు. ఈ సమావేశంలో సభ్యత్వ నమోదు కమిటీ జిల్లా కన్వీనర్ పోనిశెట్టి వెంకటేశ్వర్లు, సహ ప్రబారిరాజేష్, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముసుగు శ్రీనివాస్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మరావు, ముసలయ్య, పేట నియోజకవర్గ కన్వీనర్ గొట్టిపూళ్ల శ్రీనివాస్, పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి, నియోజకవర్గం 5 మండలాల అధ్యక్షులు, అశ్వారావుపేట మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# అశ్వారావుపేట జోన్ ఆయిల్‌ఫాం గ్రోవర్స్ సొసైటీ

### ద్వితియ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి



**అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్)–** ఆయిల్ ఫాం సాగు పెంపుదల, సాగులో ఎదురయ్యే సమస్యలు పరిష్కారం ,సాగు దారుల సంక్షేమం నేపథ్యంలో ఉనికిలోకి వచ్చిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్ ఫాం గ్రోవర్స్ సొసైటీ ద్వితీయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని అధ్యక్ష కార్యదర్శులు తుంబూరు మహేశ్వరరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య లు రైతులకు పిలుపునిచ్చారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో బుధవారం సొసైటీ వార్షికోత్సవ వివరాలను తెలిపే పోస్టర్ ను సీనియర్ రైతు దండు రామరాజు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ గ్రామ స్వరాజ్యం స్ఫూర్తి తో ఆయన జన్మదినం అక్టోబర్ 2 ఈ సొసైటీ ఏర్పాటు అయిన క్రమంలో వచ్చే అక్టోబర్ 2న స్థానిక గిరిజన భవన్ లో నిర్వహించే ద్వితీయ వార్షికోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నారని తెలిపారు. ఇందులోనే ఆయిల్ ఫాం సాగు లో ఎదురయ్యే సమస్యలు, ఆయిల్ ఫాం కు కొత్తగా సోకే తెగుళ్ళు వాటికి పరిష్కారాలను నిపుణులైన శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఆయిల్ ఫాం సాగు విస్తీర్ణం పెంపుదలతో పాటు తెలంగాణ ఆయిల్ ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్ ఫాం గ్రోవర్స్ సొసైటీ సేవలను 31 జిల్లాల్లో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడానికి కార్యాచరణ రూపొందిస్తామని కావున ప్రతీ సాగు దారుడు పార్టీలకు అతీతంగా హాజరై ఈ ద్వితీయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండి చెన్నారెడ్డి, తుమ్మ రాంబాబు, ఆళ్ళ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతి పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు చెందిన పారిశుధ్య కార్మికులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.స్వచ్ఛతాహి సేవా 2024 పక్షోత్సవాల్లో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కరుణాకర్ రెడ్డి చెప్పారు. మండలంలోని 24,గ్రామ పంచాయతీల్లో పనిచేయుచున్న పారిశుద్ధ్య కార్మికులకు బీపీ సుగర్ ఇతర వైద్య పరీక్షలు చేయించామన్నారు. పంచాయతీ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామాలు స్వచ్ఛంగా ఉంటాయని పేర్కొన్నారు. డాక్టర్ వెంకటేశ్వర్లు పారిశుధ్య సిబ్బంది వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు, సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తులసీరామ్, మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్, సిహెచ్ఓ ఎం రామకృష్ణ,హెల్త్ అసిస్టెంట్ కృష్ణ,సెకండ్ ఏఎన్ఎంలు సుశీల, ఆశా సిబ్బంది వసుందర,శారద తదితరులు పాల్గొన్నారు.

## రేగళ్ల పంచాయతీ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు



**లక్ష్మి దేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా కలెక్టర్ఆ దేశం మేరకు " స్వచ్ఛత హీ " ప్రోగ్రామ్ లో భాగంగా వైద్యాధికారి డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వారికి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి , మండల పరిషత్ అభివృద్ధి అధికారి చలపతిరావు, మండల పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, రస్ ఏఈ వెంకట స్వామి హాజరై కార్మికులకు తగు సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పి హెచ్ సి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్ రవి చంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్రెషర్స్ డే కార్యక్రమం




**లక్ష్మిదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** స్థానిక శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బత్తుల కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు, సత్ప్రవర్తన ఆధునిక విద్య మార్పులకు అనుగుణంగా మారాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే వణిజ విద్యార్థులు ఈ సంవత్సరం అధిక ఉత్తీర్ణత ఉద్యోగ అవకాశాలు పొందాలని కళాశాలలోని అన్ని వసతులను ఉపయోగించుకొని ఉన్నతంగా ఎదగాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది డాక్టర్ ఎం పూల చెన్నారావు, డాక్టర్ డాక్టర్ ఎ వెంకట్వర్లు, విద్యా ప్రవీణ, ఎస్ అనురాధ, డాక్టర్ బి వెంకన్న, అంజని, అనిత, శివ జ్యోతి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి

**చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్)-** దివ్యాంగులకు అంగవైకల్యం అడ్డు కాదని, ఆత్మ న్యూనత భావాన్ని పక్కనపెట్టి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమీ లేదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి తెలిపారు. ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగ బుధవారం కొత్తగూడెంలోని బాబు క్యాంప్లో ఉన్న భవిత సెంటర్ లో మూగ, చెవిటి పిల్లలకు మెడికల్ క్యాంపును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగ న్యాయమూర్తి మాట్లాడుతు అంగవైకల్యాన్ని జయించి చాలామంది దివ్యాంగులు అనేక రంగాలలో విజేతలుగా రాణించాలని కొనియాడారు. ఈ సందర్భంగ కొత్తగూడెంలోని పన్నాలాల్ టెక్స్టైల్ అధినేత సరంజన్ కుమార్ అగర్వాల్ బదిరులకు వినికిడి మిషన్ ను న్యాయమూర్తి చేతుల మీదుగ అందించారు. పిల్లలకు బిస్కెట్, చాక్లెట్స్ ను న్యాయమూర్తి అందించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతు దివ్యాంగ పిల్లలకి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు




జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఎం. రాధా మోహన్, న్యాయవాదులు అడపాల పార్వతి, మెండు రాజమల్లు, ఎంఈఓ జుంకీలాల్, డాక్టర్ బి. బాలాజీ, డాక్టర్ కే.సామ్సన్, నాగరాజు, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్, భవిత సెంటర్ టీచర్ పొన్నం సిద్దయ్య, శ్రీరామ్, సంతోష్, దివ్యాంగులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్దే ధ్యేయంగా ఐ టీ డి ఏ అధికారులు పని చేయాలి

### తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ శరత్..

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-** గిరిజనుల అభివృద్దే ధ్యేయంగా ఐటీడీఏ అధికారులు పనిచేయాలని, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ శరత్ అన్నారు.బుధవారం హైదరాబాద్ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం నుండి అడిషనల్ జాయింట్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, జిసిసి జనరల్ మేనేజర్ శంకర్ నాయక్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, డిటిడిఓ, డి ఎం జిసిసి అదికారుల తో విద్యా, వైద్యం, సాగు, త్రాగు నీరు, గిరిజన పిల్లల పరిరక్షణ పలు అంశాలపై ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, గిరిజన గ్రామాలలోని హ్యాబిటేషన్ల వారీగా ప్రైమరీ పాఠశాలలో, అంగన్వాడీ సెంటర్లలో, విద్యా వైద్యం తాగునీరు తో పాటు అన్ని వసతి సౌకర్యాలు కల్పించాలని ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.అలాగే గ్రామీణ సడక యోజన పథకం కింద ఈఈపిఆర్ ద్వారా రోడ్లు సౌకర్యం కల్పించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయించి ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ కు పంపించాలని, అలాగే పి వి టి జి గ్రామాలలో మల్టీపర్పస్ సెంటర్లలో నిర్మాణం చేపట్టిన ప్రైమరీ స్కూల్స్, అంగనవాడి సెంటర్లను,హెల్త్ సెంటర్లు, డిజైనింగ్ చేసి పూర్తి అయినవి, స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులతో ప్రారంభించుకునే విధంగా ఏర్పాట్లు చేయాలనిసూచించారు.పీఎం జన్మన్ పథకం కింద కొండరెడ్ల గ్రామాలలో నివసిస్తున్న వారికి రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, బ్యాంక్ అకౌంట్ లు, కిసాన్ క్రెడిట్ కార్డులు అందరికీ అందించిన ప్రతిపాదనలు సమర్పించాలని, ఆశ్రమ పాఠశాలలో, వసతి గృహాలలో ,పోస్ట్ మెట్రిక్ ,ఫ్రీ మెట్రిక్ హాస్టల్లో మైనర్ రిపేర్లు ఏమైనా ఉంటే వెంటనే చేయించాలని, అలాగే ట్రైబల్ మ్యూజియంలో టూరిజం స్పాట్ గా ఏర్పాటు చేయాలని కోరారు.. ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహాలలో కాస్మోటిక్ వస్తువుల సరఫరా సక్రమంగా సరఫరా జరగాలని సంబంధిత పిఓలు బాధ్యతలు తీసుకోవాలని , సరఫరా నిర్లక్ష్యం నిర్లక్ష్యం చేస్తే జిసిసి అధికారులపై వేటు తప్పదని, జిసిసి ఆధ్వర్యంలో నడపబడుతున్న పెట్రోల్ పంపులు సొసైటీలు యూనిట్ సభ్యులు సక్రమంగా లాభాల బాటలో నడవాలని అన్నారు.



ఆశ్రమ పాఠశాలలో, గురుకులాలలో, వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు, ట్రంకు పెట్టెలు, గ్లాసులు, బ్లాంకెట్లు తోపాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనము అందించాలని, ప్రాజెక్టు అధికారులు మానిటరింగ్ చేస్తూ ఉండాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఏఎన్ఎంలు 24 గంటలు అందుబాటులో ఉండి పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థులు ఎవరైనా అస్వస్థతకు గురి అయితే అధికారులకు, తల్లిదండ్రులకు తెలియజేసి దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య పరీక్షలు చేయించాలని, అక్కడ కాకపోతే పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించాలని అన్నారు. పాఠశాలల పర్యవేక్షణకు సూపర్వైజర్ ఆఫీసర్లను నియమించడానికి ప్రభుత్వం ప్రతిపాదనలు అనుభవజ్ఞులైన హెచ్ఎంలు ఉపాధ్యాయుల వివరాలు సేకరించి ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. వచ్చే నెల మూడో తారీఖున తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తో కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఉన్నందున ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, డీఎంహెచ్వోలు ,ఏడిఎంహెచ్వోలు , వైద్యశాఖ అధికారులు ఏజెన్సీ ఏరియా పరిధిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్లు, డయాగ్నటిక్ సెంటర్లలో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో, కావలసిన మౌలిక సదుపాయాలు, డాక్టర్లు సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ ఖాళీల వివరములతో ప్రతిపాదనలు సిద్ధం చేసుకుని ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ కార్యాలయానికి రావాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, పి వి టి జి అధికారి నరేష్, డి ఎం జిసిసి దావీద్, పాల్గొన్నారు.

## రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటడమే కాదు సంరక్షించాలి

### డిఎల్పిఓ సుధీర్ కుమార్

**పినపాక సూర్య (మేజర్ న్యూస్)-** పరిసరాలు, చెరువులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్డు కు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించాలని డి ఎల్ పి ఓ సుధీర్ కుమార్ సూచించారు. బుధవారం స్థానిక ఎంపీఓ వెంకటేశ్వరరావుతో కలిసి భూపాలపట్నం, పినపాక, సీతంపేట, దుగినేపల్లి, వెంకటరావుపేట జగ్గారం, సీతారాంపురం గ్రామపంచాయతీలను పరిశీలించారు. రోడ్డు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించారు. మొక్కలు



నాటడంతోపాటు వాటిని సంరక్షించడం మన బాధ్యత అని గుర్తు చేశారు. గ్రామపంచాయతీలో తయారుచేసి కంపోస్ట్ తయారిని పరిశీలించారు. సత్యనారాయణ స్వామి మొక్కలు ధర్మకోల్ సీట్లపై నిలిపి ఉంచి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చెరువుల్లో వదిలే కార్యక్రమాన్ని పరిశీలించారు. చెరువుల్లో నీరు నిలవ ఉన్న ప్రదేశాల్లో ఈ మొక్కలు వదలడం వల్ల నీరు పరిశుభ్రమవుతుందని తెలియజేశారు. 23 గ్రామ పంచాయతీల్లో ఉన్న చెరువుల పరిధిలో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏజెన్సీ ఉద్యమ పునాదిలో కార్మికోద్యమ నిర్మాణంలో పాషన్న చెరిగిపోని సంతకం

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** భూమి భుక్తి విముక్తి కై గోదావరిలోయ పోరాటాల్లో అనేకమంది తమ జీవితాలను పేద ప్రజల కోసం పణంగా పెట్టి పోరాడారని అందులో ముక్తార్ పాషన్న నిర్వహించిన పోరాటాలు ఉద్యమ చరిత్రలో మైలురాళ్ళని సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బానోత్ ఊక్లా అన్నారు. బుధవారం పాశన్న స్వగృహంలో ఆయన నాలుగవ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే విప్లవద్యమాలు ఆకర్షితుడై విద్యార్థి ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించి అనంతరం పార్టీ కేంద్ర కమిటీ నాయకుడి దాకా ఆయన జీవిత ప్రస్థానం నాలుగు దశాబ్ద కాలం ఖమ్మం వరంగల్ ఏజెన్సీ తో పాటు అనేక ప్రాంతాల్లో అనేక పోరాటాలకు నాయకత్వం వహించి ముందుండి నడిపించాడని అలాంటి నాయకుడిని కోల్పోవడం పార్టీకి విప్లవోద్యమాలకు తీరని నష్టమని అన్నారు. టైల్స్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు జాతీయ నాయకులు బి రామ్ సింగ్ మాట్లాడుతూ కార్మికోద్యమాలలో పాశన్న పోరాటాలు,విజయాలు చిరస్మరణీయమని టైల్ వర్కర్స్ యూనియన్ ను స్థాపించి అనేక ప్రాంతాలు విస్తరించడం లో పాశన్న పాత్ర మరువలేని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘాన్ని విస్తరించడంలో



ఐఎఫ్టియును జాతీయ సంఘంగా నిలబెట్టడంలో అనేక రాష్ట్రాలు కలియతిరిగాడన్నారు.ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు కొమరం సత్యనారాయణ మాట్లాడుతూ ఏజెన్సీ పోడు భూముల పోరాటాల్లో ఆదివాసి హక్కులను కాపాడడంలో పాశన్న కీలక పాత్ర పోషించాడని ఆదివాసి జిల్లాల డిమాండ్ ని తీసుకొచ్చి ఐదవ షెడ్యూల్ ప్రాంతాలను విడగొట్టడం వ్యతిరేకించాడని దీక్షలకు పూనుకున్నాడని ఆదివాసి స్వయంపాలక మండల్ల ఏర్పాటు చేయాలని పాషన్న చేసిన పోరాటాలు చిరస్థాయిగా గుర్తుంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గోవింద నరసింహారావు, పాపారావు, నరసింహులు, కుటుంబ సభ్యులు సాహెబ్, పాషా, చోటు (ఆజాద్), ఇస్రార్ పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ అందించడమే లక్ష్యం

### విద్యుత్ శాఖ ఏఈ కావ్య

**పినపాక, సూర్య (మేజర్ న్యూస్) -** ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా 24 గంటల కరెంటు అందించే లక్ష్యంగా విద్యుత్ అధికారులు పనిచేస్తున్నారని విద్యుత్ శాఖ ఏఈ కావ్య తెలిపారు. బుధవారం పినపాక మండలం ఈ బయ్యారం గ్రామంలో లైన్ మరమ్మత్తు పనులను ఆమె పరిశీలించారు. విద్యుత్ లైన్ల కింద చెట్లు ఉండడంతో పలుచోట్ల తీవ్ర ఇబ్బందిగా మారిందని చెట్టుకొమ్మలు తలిగి అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ప్రతి నాలుగవ శనివారం విద్యుత్ అధికారులు తీవ్రస్థాయిలో కష్టించి చెట్ల



కొమ్మలు సైతం తొలగిస్తున్నారని తెలిపారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో పలుచోట్ల పిడుగులు పడి విద్యుత్తుకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. వినియోగదారులకు 24 గంటలు విద్యుత్ అందించే క్రమంలో కొన్ని సందర్భాల్లో స్వల్ప అంతరాయం కలుగుతుందని వివరించారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## బలమైన ఆర్థిక శక్తిగా నిలబడడానికి నూతన పారిశ్రామిక విధానాలే కారణం





### డాక్టర్ ఎం.పిచ్చయ్య

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు నందు అర్థ శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు విస్తృతోపన్యాసం కార్యక్రమం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ కళాశాల ఖమ్మం అర్ధ శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం పిచ్చయ్య మాట్లాడుతూ 1991లో భారత ప్రభుత్వం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో దేశ ఆర్దిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు నూతన పారిశ్రమకు విధాన తీర్మానంను ప్రవేశపెట్టిందని ఈ విధానం ప్రధానంగా లిబరలైజేషన్ ప్రైవేటైజేషన్ గ్లోబలైజేషన్ ఆధారంగా రూపొందించబడిందని, ఈ విధానం దేశ ఆర్థిక వ్యవస్థలో ఆధునిక మార్పులకు దారి తీసిందని దాని ఫలితంగా నేడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక బలమైన ఆర్థికశక్తిగా భారతదేశం నిలబడిందని విద్యార్థులను తెలియజేశారు. డాక్టర్ పిచ్చయ్య గత ఆరు సంవత్సరాలు ఈ కళాశాలలో అర్థశాస్త్ర సహాయక ఆచార్యులుగా పనిచేసి ఇటీవలనే ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ కళాశాల ఖమ్మం అర్ధ శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ గా బదిలీపై వెళ్లిన క్రమంలో అర్థశాస్త్రంలో ఇంపాక్ట్ అఫ్ ట్రైబల్ వెల్ఫేర్ ప్రోగ్రామ్స్ ఆన్ షెడ్యూల్ ట్రైబ్స్ - ఎ కేస్ స్టడీ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి డాక్టర్ సాధించిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై. చిన్నపయ్య మరియు అధ్యాపక బృందం హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ బి నాగేశ్వరావు టి ప్రభాకర్ రావు, పి వెంకటేశ్వర్లు ,జి టి రాజు, ఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని 14 గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న 73 మంది పారిశుద్ధ కార్మికులకు ఎంపీడీవో బయ్యారపు అశోక్ ఆధ్వర్యంలో బుధవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వెంకట ప్రకాష్ ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బయ్యారపు అశోక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న 73 మంది పారిశుద్ధ కార్మికులకు స్వచ్ఛతాహీ సేవ 2024 కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్మికులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను అందజేయడం జరిగిందన్నారు. పారిశుద్ధ కార్మికులందరికీ రూ 10 లక్షల ప్రమాద బీమా కూడా ప్రభుత్వం తరఫున చేయించడం జరిగిందన్నారు. వాటికి కావాల్సిన పత్రాలను కార్మికులకు అందించడం జరిగిందన్నారు. కార్మికులందరికీ సేఫ్టీ కిట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఖాన్, గ్రామపంచాయతీ కార్యదర్శి జి రాజేందర్, మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, పంచాయతీ గుమ్మస్తా సారయ్య, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## సినిమా థియేటర్ల యజమాన్యాల పై చర్యలు తీసుకోవాలి

### ప్రేక్షకులను దోచుకోవడమే లక్ష్యంగా యాజమాన్యాలు...

### మహబూబాబాద్ పార్లమెంటు నియోజవర్గం టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎస్కె అజీమ్..



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాచలంలో సినీ మా థియేటర్ల యజమాన్యాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్కే అజీమ్ అన్నారు. భద్రాచలంలో ఏజన్సీ నిబంధనలకు విరుద్దంగా నిర్వహిస్తున్న సినిమాథియోటర్లను తనిఖీలు చేయాలని, సత్వరమే ఆన్లైన్ బుకింగ్ ద్వారా విక్రయాలను నిలిపివేసి, నేరుగాథియోటర్ కు వెళ్ళిన ప్రేక్షకులకే టిక్కెట్లు ఇచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని భద్రాచలం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కే దామోదరకు మెమోరాండం అందజేశారు.అనంతరం అయన మాట్లాడుతూ కనీస మౌళిక సౌకర్యాలు కల్పించకుండా, అధిక ధరలకు టిక్కెట్లుఆన్లైన్ ద్వారా విక్రయిస్తూ ప్రేక్షకుడిని నిలువుదోపిడి చేస్తున్నారని, కనీస నిబంధనలుపాటించడం లేదని, కొత్త సినిమా వచ్చిందంటే ప్రేక్షకుల నుండి దోచుకున్నోడికి దోచుకున్నంత అన్న చందంగా వీరువ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. టిక్కెట్ల ధరలు అమాంతం పెంచుతూ థియోటర్ కు వెళ్ళిన ప్రేక్షకుడికి టిక్కెట్లు లేవనిచెబుతూ, మొత్తం టిక్కెట్లను ఆన్లైన్ ద్వారా సుమారు రూ.200ల నుంచి రూ.500లకు విక్రయిస్తూ ప్రేక్షకులను నిలువు దోపిడి చేస్తున్నారని, కనీసం వాహనాలు పార్కింగ్ చేసే సౌకర్యం సక్రమంగా లేదని మరోపక్క పార్కింగ్ పేరుతో ప్రేక్షకుల నుంచి ముక్కుపిండి అధిక ధరలు క్యాంటీన్లో వివిధ వస్తువులను హద్దుపద్దులేని రేట్లతో అమ్మకాలు జరుపుతున్నారన్నారు. ఏసిల పేరుతోఅధిక టిక్కెట్లు వసూళ్ళు పాల్పడుతున్నారని థియోటర్ యాజమాన్యాలు కనీసం కూలర్లు, ఫ్యాన్లు సైతం సక్రమంగావేయకుండ సినీ ప్రేక్షకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మరోపక్క తినుబండారాలు, కూల్ డ్రింక్లను అధిక ధరలకు విక్రయిస్తూసొమ్ము చేసుకుంటున్నారు. వారు ఇచ్చిందే తీసుకునే విధంగా, వారికి నచ్చిన బ్రాండ్లను థియోటర్లోపల విక్రయిస్తున్నారు. ఒక లీటర్ వాటర్ బాటిల్ రూ.30 నుంచి రూ.40ల వరకు విక్రయిస్తున్నారంటేవీరి దోపిడి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అదే విధంగా ఎలాంటి ఫైర్ సేఫ్టీ నిబంధనలుపాటించకుండా, కనీసం లైసెన్స్ సైతం రెన్యువల్ చేయకుండా థియోటర్ నిర్వహణ సాగిస్తున్నారు.సామాన్యులకు వినోదాన్ని దూరం చేస్తూ ఏజన్సీ ప్రాంత గిరిజనులను దోచుకుంటూ, నిబంధనలు పాటించనిథియోటర్ యాజమాన్యాలపై , డిస్ట్రిబ్యూటర్లపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎన్ హెచ్ టి జంక్షన్ బోడు రోడ్డులోని ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** వెలికొండ నుంచి కొత్తగూడెం వరకు నిర్మించనున్న 930 పి నేషనల్ హైవే రోడ్డులో టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు రోడ్డులో వై జంక్షన్ కింద మార్కింగ్ చేసిన ఇళ్లను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం సందర్శించారు. బోడు రోడ్డులో హైవేకు సంబంధం లేకుండా మెయిన్



రోడ్ నుంచి 300 మీటర్ల వరకు ఒక వైపుకు రోడ్డును నెట్టేసి కొలతలు పెట్టడంతో 11 ఇళ్లకు పైగా భారీగా నష్టం జరగనుంది. దీనితో ఇప్పటికే ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. బుధవారం బోడు రోడ్ ప్రాంతం వారు ఎమ్మెల్యేని కలిసి పరిస్థితిని వివరించారు. ఎమ్మెల్యే బోడు రోడ్డులో హైవే కోసం మార్కింగ్ చేసిన ఇళ్లను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న రోడ్డును రెండు వైపులా 50 అడుగుల మేర తీసి ఎవరికీ నష్టం జరగ కుండా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఎన్ హెచ్ ఈ ఈ కి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గురువారం వచ్చి పరిశీలించి ఎవరికీ నష్టం జరగకుండా పాత బోడు రోడ్డుకు ఇరువైపులా ఏభై అడుగుల మేర తీసే విదంగా పరిశీలించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రధాన హైవే కంటే వై జంక్షన్ లో ఒక వైపే ఎక్కువ నష్టం జరిగే అవకాశం ఉండటం బాధాకరమన్నారు. తగిన న్యాయం చేసేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమం లో పలువురు కాంగ్రెస్ నాయకులూ పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండలం ఎంపిపిఎస్ కొప్పు రాయి పాఠశాల విద్యార్థులకు ఎన్ జిఓ సంస్థ సహకారంతో. పిఆర్‌టియూ జిల్లా అధ్యక్షులు డి.వెంకటేశ్వరరావు చొరవతో విద్యార్థులందరికి స్కూల్ బ్యాగ్ లను బుధవారం అందజేశారు. టేకులపల్లి మండల విద్యా శాఖ అధికారి ఏ .జగన్ పిఆర్ టియూ జిల్లా ఉపాధ్యక్షులు టీ రవీందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమములో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జి.మోతిలాల్, బి.రమేష్ బాబు, పిఆర్‌టి యూ నాయకులు డి పన్నా లాల్, గ్రామ పెద్దలు సుబ్బా రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఎంఈఓకు వీడ్కోలు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్ )** –టేకులపల్లి మండల శాఖాధికారిగా 9 సంవత్సరాలు సుదీర్ఘంగా పనిచేసే బదిలీపై వెళ్లిన టి.రామ్ సింగ్‌ని, కొత్తగా టేకులపల్లి మండల విద్యాశాఖ శాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించినటువంటి ఏ.జగన్ ని పీఆర్టీయూ టేకులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు మోతిలాల్, మాట్లాడుతూ టి.రాంసింగ్ తన అమూల్యమైన సేవలను మండలానికి అందించడం జరిగిందన్నారు. మండల ఉపాధ్యాయులకు ఎన్నో శిక్షణలు మరెన్నో కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్, మండల అధ్యక్షులు మోతిలాల్, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు, మండల ఉపాధ్యక్షులు రమణ, డి పన్నా లాల్, మండల సిఆర్పిలు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** జోనల్ స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను జడ్పీహెచ్ఎస్ బేతంపూడి పాఠశాల హెచ్ఎం ధరావత్ తారా సింగ్ అభినందించారు. రుద్రంపూర్ లో ఈ నెల 23, 24 తేదీలలో జరిగిన జోనల్ స్థాయి ఆటల పోటీలో జడ్పీహెచ్ఎస్ బేతంపూడి విద్యార్థులు ప్రతిభ ను చాటినట్లు తెలిపారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని ధారావత్ శ్రీజ అండర్ 14 కేటగిరీ లో జిల్లా స్థాయి కబడ్డీ జట్టు కు ఎంపికయిందని, 9వ తరగతి విద్యార్థి బోడ సాయి కుమార్ 400మీటర్ ల పరుగు పందెంలో మొదటి బహుమతి, 600 మీటర్ల పరుగు పందెం లో 2వ బహుమతిని సాధించి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అదేవిధంగా మాలోత్ అక్షయ్ షాట్ పుట్ లో 3వ బహుమతి , బానోత్ జ్యోతిక 200 మీటర్ల పరుగుపందెంలో 3వ బహుమతి గెలుచుకున్న తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ తారా సింగ్ గెలుపొందిన విద్యార్థులను, పాఠశాల పి ఈ టి నాగలక్ష్మి ని అభినందించి జిల్లా స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. అభినందించిన వారిలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు నాగేశ్వర్రావు, సరోజ్ కుమార్, సైదులు, గోపాల కృష్ణ, హైమావతి, ధనపూర్ణ తదితరులు ఉన్నారు.

# క్రాఫ్ సర్వే అసాధ్యం.. డిజిటల్ క్రాఫ్ కొరకు సహాయకులను నియమించాలి

### ఎమ్మెల్యే పాయంకు ఏఇఓ లు వినతిపత్రం అందజేత

**పినపాక సూర్య (మేజర్ న్యూస్) –** మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు గూడును వెల్లబోసుకుని తమ సమస్యను పరిష్కరించాలని మణుగూరు ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఈవోల సంఘం రాష్ట్ర నాయకులు లక్ష్మణరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న క్రాఫ్ డిజిటల్ సర్వే ఎంతో గొప్పదని దానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కానీ సాగు చేసిన పంట విస్తీర్ణం లక్షల ఎకరాలలో ఉందని, పినపాక నియోజకవర్గం లో కేవలం 17 మంది ఏఈవోలు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. తద్వారా ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు క్రాప్ సర్వే నిర్వహించడం కష్టంగా మారిందన్నారు. గ్రామస్థాయిలో క్రాప్ సర్వే కొరకు గ్రామ సహాయకులను నియమించడంతోపాటు, పినపాక నియోజకవర్గం లో మరో 17 మంది ఏఈఓ లను ఖాళీగా ఉన్న



క్లస్టర్లో నియమించాలని కోరారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ప్రయోజనాల కోసం నిర్వహించిన రైతు వేదికల నిర్వహణ తమకు భారంగా మారిందని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం రైతు వేదికల నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని, ఉచిత విద్యుత్తు అమలు చేయాలని, రైతు నేస్తం కార్యక్రమానికి సంబంధించి దృశ్య మాధ్యమ పరికరాలు ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి రైతు వేదికకు వాచ్ మెన్ ను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డివిజన్ వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# పడకేసిన ప్రజారోగ్యం

### విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడాల్సిందేనా??

### ముందస్తు కార్యాచరణ లేక ప్రజలు తీవ్ర అవస్థలు

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-** ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ సర్కార్ ప్రజారోగ్యాన్ని పాతరేసిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మండిపడ్డారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పాలన పడకేసిందని ప్రజారోగ్య వ్యవస్థను గాలికి వదిలేయడంతో జనం విష జ్వరాలతో మంచం పట్టే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గత తొమ్మిది నెలలుగా పారిశుధ్య నిర్వహణ దిగజారిపోవడంతో దోమల బెడదతో డెంగ్యూ, మలేరియా,చికెన్ గున్యాతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా పల్లె, పట్టణం తేడా లేకుండా రోగుల సంఖ్య పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీజన్ కు ముందే చర్యలు తీసుకోవాలనే



కనీస అవగాహన సర్కారుకు లేకపోవడంతో ప్రజలు విష జ్వరాల బారిన పడే దుస్థితి నెలకొందని దుయ్యబట్టారు. ప్రైవేట్ ఆసుపత్రులపై నియంత్రణ లేకపోవడంతో రోగుల వద్ద నుండి భారీగా డబ్బు దండుకుంటున్నారని ఆరోపించారు. విష జ్వరాలు ప్రభలకుండా పారిశుధ్య నిర్వహణకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని దోమల బెడద లేకుండా ఇప్పటికైనా పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత నివారించి విష జ్వరాల పరీక్షలను పెంచాలని,మందుల కొరత నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్, వంగా రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# గౌడన్నలకు కాటమయ్య రక్షక కవచ శిక్షణ కార్యక్రమం

**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ ప్రభుత్వం కాటమయ్య రక్షక కవచాల పేరుతో గౌడ కులస్తులకు సేఫ్టీ మూకుడు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో బుధవారం ఆళ్లపల్లి గుండాల గౌడ కులస్తులకు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని ఇందిరా ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ మానస జూనియర్ అసిస్టెంట్ నాగానంద్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం ఎల్లమ్మ తల్లికి కాటమయ్య స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గౌడ్ అన్నలు ప్రమాదాల బారిన పడకుండా సేఫ్టీ మోకులు ఎలా ఉపయోగించాలో ప్రత్యేక శిక్షణను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గీత కార్మికులు కళ్ళు గీసేటి సమయంతో ప్రమాదాలు అనేకం జరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రమాదాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కాటమయ్య రక్షక కవచం పేరుతో సేఫ్టీ మూకులు అందించేందుకు రంగం సిద్ధం చేసిందని అన్నారు. కాటమయ్య రక్షక కవచం ద్వారా మొత్తం ఆరు రకాల పరికరాలను



గౌడ్ అన్నలకు అందించనుందని కళ్ళు గీతకై తాటి చెట్టు ఎక్కే ప్రతి ఒక్క గీత కార్మికుడు ఈ రక్షణ కవచం సేఫ్టీమోకును ఏ విధంగా ఉపయోగించుకోవాలో శిక్షణ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ యాకూబ్ పాషా, ట్రైనర్స్ అనంతుల చంద్ర, శ్రీరామ్ గౌడ్, ఆకుల రమేష్ గౌడ్, నరేష్, గౌడ సంఘం పెద్దలు తాళ్లపల్లి వెంకన్న, యాసరపు బాబు, కాసబోయిన వెంకటేశ్వర్లు, బత్తిని సాయన్న, యాససరపు వెంకన్న, శ్రీరామ్, సమ్మయ్య, తాళ్లపల్లి నవీన్, తాళ్లపల్లి చిరంజీవి గౌడ్, వగలబోయిన సతీష్, గౌడ సంఘం యువత, తదితరులు పాల్గొన్నారు.

### ఆళ్లపల్లి మండల విద్యాధికారిగా

# కోరం శాంతరావు నియామకం

**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల విద్యాధికారిగా కోరం శాంతారావు నియమితులు కావడం పట్ల మండల పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఉపాధ్యాయులు కోరం శాంతారావు ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన బదిలీ పదోన్నతుల ప్రక్రియలో గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు కోరం శాంతారావు రావడం జరిగిందని, ఆళ్లపల్లి కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ గా ఉంటూనే మండల నోడల్ ఆఫీసర్ గా



అదనపు బాధ్యత నిర్వహిస్తున్న క్రమంలో ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పు తో శాంతరావును ఎం.ఈ.ఓ పదవి వరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మర్కొడు కాంప్లెక్స్ హెచ్ ఎం బాబూలాల్ ,కె.జి.బి.వి ప్రత్యేక అధికారిని సరోజినీ,యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి హతీరామ్ టి.ఎస్.టి.టి.ఎఫ్ మండల అధ్యక్షులు ఇస్లావత్ నరేష్ , వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సీఆర్.పిలు తదితరులు పాల్గొన్నారు.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అనుగుణంగా ఎంబీబీఎస్ సీట్లు పెంచాలి

## మైనారిటీ జిల్లా అధ్యక్షుడు యాకూబ్ పాషా

**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలో ఈ ఏడాది జరిగే ప్రవేశాలలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేస్తుంన్నందున దీనికి అనుగుణంగా ఎంబీబీఎస్ సీట్లను కూడా పెంచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. త్వరలో ఎంబీబీఎస్ కౌన్సెలింగ్ ప్రారంభం కానున్నందున ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల రిజర్వేషన్లలలో కోత జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలోని 34 ప్రభుత్వ వైద్య కళాశాలలో మొత్తం 8900 సీట్లు ఉండగా, అందులో 4090 ఎంబీబీఎస్ సీట్లు ప్రభుత్వ కాలేజీలలో, 4810 ప్రైవేట కాలేజీలలో సీట్లు ఉండగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు కారణంగా ఎంబీబీఎస్ కౌన్సిలింగ్ లలో వెనుకబడిన వర్గాల విద్యార్దుల సీట్లకు కోత విధించి అగ్రవర్ణాల పేదలకు సీట్లు కేటాయించటం మూలాన, వెనుకబడిన వర్గాల విద్యార్దులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈడబ్ల్యూఎస్ కోటా కారణంగా మెడికల్ సీట్ల లో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్దులకు అన్యాయం జరుగుతున్న కారణంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఎంబీబీఎస్ ప్రవేశాలలో ఈడబ్ల్యూఎస్ కోటాను రద్దు చేసిందని గుర్తు చేశారు. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కు అనుగుణంగా ఎంబిబిఎస్ సీట్లను పెంచాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, వైద్య శాఖామంత్రి, కాళోజి నారాయణ రావు హెల్త్ యూనివర్సిటి వైస్ చాన్సలర్ తో పాటు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు లేఖ రాస్తున్నట్లు తెలిపారు.



# విద్యాశాఖ అధికారిగా నాగయ్య బాధ్యతలు స్వీకరణ

**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-** పినపాక మండల విద్యాధికారిగా ఈ. బయ్యారం పీజీహెచ్ఎం నాగయ్య నియమితులయ్యారు ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఇప్పటి వరకు ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారిగా వీరస్వామి విధులు నిర్వహించారు. బుదవారం పినపాక మండల కేంద్రంలో గల మండల విద్యా వనరుల కేంద్రంలో నాగయ్య ఎంఈఓ గా బాధ్యతలను స్వీకరించారు. మండలంలో నెలకొని ఉన్న పాఠశాలల స్థితిగతులపై పరిశీలించి మంచి విద్య బోధన అందించే విధంగా తన వంతు పాత్ర పోషిస్తానని నాగయ్య వివరించారు. విద్యాధికారిగా నియమితులైన నాగయ్య కు మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



# సఫాయిమిత్ర సురక్ష శిబిరంను సందర్శించిన ఎంపీడీఓ



**పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని తోగూడెం గ్రామంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా వాటర్ గ్రిడ్ లో ఏర్పాటుచేసిన "సఫాయిమిత్ర సురక్ష శిబిరం" ను ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి , ఈఈ తిరుమలేష్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అందరూ ఆరోగ్యంగా ఉండేలా పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల ఆరోగ్యం చాలా ప్రధానమైనన్నారు. ఈ శిబిరంలో మల్టీ మల్టీపర్పస్ వర్కర్లకు బిపి, షుగర్, ఇతర అనారోగ్య సమస్యలను చెక్ చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జి.రాజు, యం.కృష్ణకుమారి, ఎంపీఓ నారాయణ, డిఈ శివయ్య, ఏఈలు నీలావతి, మల్లికార్జున్, ఏపీఓ పోరండ్ల రంగా, ఏపిఎం రాంబాబు, కార్యదర్శి రవి, హాస్పటల్ సిబ్బంది పద్మ, శ్రీను, ఉమా, సుధా తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని పరిసర ప్రాంతాలను , డ్రైనేజీ నిర్మాణం పనులను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి లోని అన్ని వార్డులు, ల్యాబ్, ఎక్రే రూమ్,ఫార్మసీ. ఆపరేషన్ థియేటర్స్ ను తనిఖీ చేశారు.డాక్టర్స్ రూమ్స్ కు వెళ్లి డాక్టర్స్ తో రోగుల వివరాలు వారికి అందుతున్న వైద్యంపై డాక్టర్లతో చర్చించారు. ఆసుపత్రిలోని వైద్యం కోసం వచ్చిన చిన్నారులను వృద్ధులను గర్భిణీ స్త్రీలను ప్రతి ఒక్కరిని ఆప్యాయతంగా పలకరిస్తూ వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలోని మందులకొరత లేకుండా చూడాలని డాక్టర్స్. హాస్పిటల్ సిబ్బంది ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆసుపత్రి లోపల, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ప్రభుత్వాసుపత్రిలోని నూతనంగా నిర్మిస్తున్న డయాలసిస్ సెంటర్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వీలైనంత త్వరలో డయాలసిస్ సేవలు అందుబాటులోకి తీసుకురా వాలని సిబ్బందిని సూచించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలోని ప్రధాన సమస్యలను కలెక్టర్‌కి డిసిహెచ్ఎస్ఓ డాక్టర్ రవిబాబు వివరించగా త్వరితగతిన పనులను పూర్తి చేపిస్తానని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, వివిధ శాఖల అధికారులు ఆసుపత్రి సూపర్డెంట్. ఆర్ఎంఓ.డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# గుడివాడ రామలక్షమణులు కుటుంబాన్ని పరామర్శించిన జలగం ప్రసాద రావు

**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** బడుగు , బలహీన వర్గాల నాయకుడు, సింగరేణి కార్మిక నాయకుడు రామాలక్షమణులు ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. బుధవారం ఆయన కుటుంబాన్ని మాజీ మంత్రి జలగం ప్రసాద రావు పరామర్శించి, గుడివాడ రామలద్మణులు చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన మరణం బలహీన వర్గాలకు, కార్మిక లోకానికి తీరని లోటన్నారు.జలగం కుటుంబం తో ఆయనకు వ్యక్తిగత అనుబంధం ఉండేదని, ఈ ప్రాంత అభివృద్ధి కి ఆనాడు సిఎం గా వున్న జలగం వెంగళా రావు ఎన్నో నిధులు తెప్పించి అభివృద్ధికి బాటలు వేశారన్నారు.వారి కుమారులు గుడివాడ వేణు, గుడివాడ ఆదినారాయణ, గుడివాడ రాజు లకు ఇటువంటి సమయంలో ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఆయన వెంట చింతల చెర్వు గెర్షోము , రవి, భాస్కర్, తదితరులు ఉన్నారు.



# ఇల్లందులో పిడిఎస్యు 50 వంసంతల పోస్టర్స్ ఆవిష్కరణ

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) అక్టోబర్- 12,13 తేదీలలో 50 వసంతాలు (సంవత్సరాలు) పూర్తికావస్తున్న సందర్భంగా బుధవారం ఇల్లందు పట్టణంలోని డిగ్రీ కళాశాల లో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ మాట్లాడుతు తెలంగాణ రైతాంగ పోరాటం, నక్సల్బరీ, శ్రీకాకుళం గిరిజనుల పోరాటాల ప్రేరణతో, జాతీయ ఉద్యమ నాయకుల స్ఫూర్తితో శాస్త్రీయ విద్యాసాధనకై, సమ సమాజ స్థాపన లక్ష్యంతో పిడిఎస్యు ఏర్పడిందన్నారు.ఉస్మానియా యూనివర్సిటీలో అను భౌతిక శాస్త్రం గోల్డ్ మెడల్ సాధించిన జార్జిరెడ్డి నాటి క్యాంపస్ పరిస్థితులను, సమాజ స్థితిగతులను అధ్యయనం చేసి పిడిఎస్యుని స్థాపించగా జార్జిరెడ్డి మరణానంతరం, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ విప్లవ విద్యార్థి ఉద్యమాన్ని రాష్ట్రమంతా విస్తరించి ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా 1974 అక్టోబర్ 12, 13 తేదీలలో ప్రథమ మహాసభను జరిపి పిడిఎస్యుని నిర్మాణం చేశాడన్నారు.నాటికి నేటికి పరిస్థితుల రూపాలు మారినవి తప్ప విద్యరంగ సమస్యలు, సమాజంలో అసమానతలు అలాగే ఉన్నాయని, విద్యార్థులపై తమ చుట్టూ ఉన్న పరిసరాలు తప్పక ప్రభావితం చూపుతాయని, ఇలాంటి క్రమంలో విద్యార్థులు తమ చదువులతో పాటు సమాజంలో ఉన్న అణిచివేత, అసమానతల పై ఉద్యమాలను కొనసాగించాలని, విద్యారంగంలో సమస్యల పరిష్కారం కొరకు, కనీస వసతులు ఏర్పాటు కొరకు ప్రగతిశీల విద్యార్థులు చేసిన పోరాటాలు ఎన్నో ఫలితాలు ఇచ్చాయన్నారు.నేడు కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం



పేరుతో విద్యా వ్యవస్థను కాషాయీకరణ చేయాలని చూస్తున్నాయని, ప్రైవేటు, కార్పొరేటు శక్తులు విద్యాను వ్యాపార సరుకుగా మార్చటం వలన నేడు అనేకమంది పేద విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని అన్నారు.ఎన్ని చట్టాలు వచ్చిన బాల కార్మిక వ్యవస్థ రూపుమాపడం లేదని సమాజంలో రోజు రోజుకీ పసి పిల్లల మొదలు వృద్ధ మహిళలు అని తేడా లేకుండా అత్యాచారాలు పెరుగుతున్నాయని, విద్య వ్యాపార సరుకుగా మారటం మూలాన కనీస విలువలు అందడం లేదని ఇవన్నీ కూడా సామ్రాజ్యవాద విష సంస్కృతి రూపాలని వీటన్నింటిని విద్యార్థులు ప్రగతిశీల భావాలతో తిప్పి కొట్టాలని సమాజంలో అణిచివేత దోపిడీలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కే.ప్రశాంతి. వి.వివేక్. పవన్. గౌతమి.నవీన్.జె . సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అనూష, నాగశ్రీ పార్థివ దేహాలుకు నివాళులర్పించిన మాజీ ఎం ఎల్ ఏ తాటి

**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)-** మండలంలోని జగ్గారం శివారు బూరుగుగుంపు గ్రామానికి చెందిన మహిళలు కూలిపనులకు వెళ్లగా పిడుగుపడి సున్నం అనూష, కట్టం నాగశ్రీ మరణించగా వారి నివాసానికి అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు వెళ్లి వారి పార్థివదేహానికి పూలు వేసి నివాళిఅర్పించి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారం శ్రీరాములు, కట్టాం యరప్ప, ఊకె వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఆధార్ సంస్థ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రం టిన్ రేకుల షెడ్ ప్రారంభోత్సవం



**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్) -** మండలంలోని పద్మాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని నీలాద్రిపేట (గోత్తి కోయ ) గ్రామంలో గుడ్ క్లాప్, సహస్ర గ్రూప్ హైదరాబాద్ వారి సహకారం తో ఆధార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రం టిన్ రేకుల షెడ్ నీలాద్రిపేట గ్రామంలో గురువారం ఆధార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తోలెం రమేష్ ప్రారంభించి పిల్లలకు పలకలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రలు ఇప్పటికి కరకగూడెం మండల పరిధిలో 3 ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజర్ ఏ రాజమణి,అంగన్వాడి సిబ్బంది జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర,అడ్వకేట్ డీ ఎన్ మూర్తి దొర,బట్ట బిక్షపతి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ కాంట్రాక్ట్ కార్మికులకు రూ 5 వేల బోనస్ ఇవ్వాలి.- సీఐటీయూ




**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)** స్థానిక సోలార్ ప్లాంట్ లో పనిచేస్తున్న సోలార్ కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి లాభాల బోనస్ వర్తింపజేయాలని కేంద్ర ప్రభుత్వ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని టెక్నీషియన్ లను రాత్రిపూట గస్తీ పనిచేయించొద్దని హెల్పర్లను మెయిన్ గేట్ వాచ్మెన్ గా పని చేయించొద్దని ఆగస్టు నెల జీతం తక్షణం చెల్లించాలని తదితర డిమాండ్లతో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడుతూ సెప్టెంబర్ నెల మొత్తం ఇండస్ట్రియల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై సీఐటీయూ సర్వేలు,కార్మికుల సంతకాల సేకరణ చేస్తుందని ఈనెల 28న సర్వేలో వచ్చిన సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా, 30న హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్టు ఈ కార్యక్రమాలల్లో అందరూ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సభలో సిఐటియు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ,సోలార్ కార్మిక యూనియన్ సీఐటీయూ నాయకులు ప్రేమ్ సింగ్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందుకు కోడలుగా వచ్చిన అమెరికా అమ్మాయి బోగా శోషణ

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).** ఇల్లందు మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డుకు చెందిన మాజీ మునిసిపల్ కౌన్సిలర్ భోగానంద కిషోర్ దంపతుల కుమారుడు రాహుల్ కిషోర్ 2019లో బెంగళూరు లోని సాఫ్ట్వేర్ కంపెనీ ద్వారా అమెరికా లోని బోస్టన్ కు వెళ్లడం జరిగింది. అక్కడ భోగానంద కిషోర్ కూతురు అల్లుడు సైతం అమెరికాలోని డెలివేరులో స్థిరపడ్డారు. రాహుల్ కిషోర్ సహ ఉద్యోగి అయిన యూఎస్ సిటిజన్ అమ్మాయి శోషన తొ ప్రేమలో పడ్డారు.



కుటుంబ సభ్యుల అనుమతితో 2 డిసెంబర్ 2023న వారి వివాహం జరిగినది. ఎంతో ప్రేమతో కాపురం చేసుకుంటున్న వీరు అత్త మామ ఇల్లు చూడాలని, ఇండియాలోని భర్త రాహు కిషోర్ నివసించిన ప్రదేశాన్ని పరిసర ప్రాంతాలు వేష భాషలను తెలుసుకోవాలనె తపనతో అమెరికా నుండి ఇల్లెందుకు వచ్చారు. వచ్చిన సందర్భంగా జగదాంబ సెంటర్లోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టింటి కోడలైన శోషణ మాట్లాడుతూ ఆచార వ్యవహారాలు ఒకరినొకరు ప్రేమతో చూసుకుంటున్న విధానం తనకు ఎంతో నచ్చిందని ఆమె పేర్కొన్నారు. భోగానంద కిషోర్ ఈ సందర్భంగా బాల్య మిత్రులను పిలిచి వారి చేత తన కొడుకు కోడలు కు ఆశీస్సులు అందింపజేశారు.

# మత్తు పదార్థాల నివారణపై ప్రజలకు అవగాహన

### దుష్ప్రభావాలను వివరించిన పోలీసులు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** మత్తు పదార్థాల నివారణ పై మండల ప్రజలకు బుధవారం జూలూరుపాడు పోలీసులు అవగాహన కల్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఎస్సై బానోత్ రాణా ప్రతాప్ సూచనలతో డ్రగ్స్, మత్తు పదార్దాల నివారణ పై మండల కేంద్రంలోని చంద్రుగొండ క్రాస్ రోడ్డు అంబేద్కర్ సెంటర్,రాజీవ్ గాంధీ బొమ్మ సెంటర్,పెండ్యాల అప్పారావు పెట్రోల్ బంక్,పాపకొల్లు క్రాస్ రోడ్డు ఆటో అడ్డా వద్ద మండల ప్రజలకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు, గంజాయి, మాదకద్రవ్యాలు వివిధ రూపాల్లో వాడటం వల్ల యువత వ్యసన పరులుగా మారి తమ ఉజ్వల భవిష్యత్తును కోల్పోతుందని వివరించారు. వాటిని సేవించడంతొ అనేక దుష్ప్రభావాలు కలుగుతాయని తెలిపారు. మత్తు పదార్థాలను నివారణ కొరకు జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరి




వస్తుందన్నారు. మండల పరిసర ప్రాంతాల్లో ఎవరైనా వ్యక్తులు గంజాయి,మత్తు పదార్దాలు వాడినా,సరఫరా చేస్తున్నట్లు తెలిసినా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, బ్లూ కోర్టు సిబ్బంది వెంకట్, సురేష్, కుటుంబరావు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం ఆధ్వర్యంలోనే వైద్యశాలలు అభివృద్ధి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలలు అభివృద్ధికి నోచుకున్నాయని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మెర్ల. వరప్రసాద్ , ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్ అభిప్రాయపడ్డారు. బుధవారం పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు , ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జీ బానోతు హరిప్రియ ఆదేశాల మేరకు టేకులపల్లి మండలంలోని ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలను టేకులపల్లి మండల పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. గత ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వ హాస్పిటల్ ను చాలా అభివృద్ధి చేసి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఇప్పుడు హాస్పిటల్ లో స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్, సరైన వైద్యం అందడం లేదన్నారు. మందులు అందుబాటులో లేకపోవడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు



పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితిని పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోఅధికార ప్రతినిధి బానోతు కిషన్ నాయక్, ఉద్యమ నాయకులు కుమ్మరి కిరణ్, టిరవి, బానోతు రవి, బోడ రమేష్, కె.కుమార్ పాల్గొన్నారు.

# ఆకలి ఉన్నంత వరకు-కమ్యూనిజం బ్రతికే ఉంటుంది

### ప్రజా పోరాటాలే ఏజండగా అశోక్ నగర్ కాలనీ శాఖ మహాసభ

### సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-** కమ్యూనిస్టుల పని అయిపోయిందని కమ్యూనిజానికి కాలం చెల్లిందని కారు కూతలు కూసే మత ఛాందసవాదులకు శ్రీలంక ఎన్నికల ఫలితాలు ఒక చెంపపెట్టు లాంటిదని సిపి(ఐ) ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం అశోక్నగర్శాఖ ఏడవ మహాసభ కు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఆకలి బాధలు ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారని సమస్యలు ఉన్నంతకాలం పోరాటాలు కొనసాగుతాయని అన్నారు. దేశంలో రోజు,రోజుకు పెరిగిపోతున్న మతోన్మాదులకు బుద్ధి చెప్పేది ఒక కమ్యూనిస్టు పార్టీ లేనన్నారు. రాష్ట్రంలో కూడా పోరాటాలను ప్రారంభించే సమయం ఆసన్నమైందని ఎన్నికల అప్పుడు రేవంత్ ఇచ్చిన ఐదు గ్యారెంటీ లపై పోరాటాలకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అశోక్ నగర్ కాలనీలో నెలకొన్న స్థానిక సమస్యలను అధ్యయనం చేసి ఈ మహాసభల వేదికలో పోరాటం రూపొందించుకోవాలని ప్రజా సమస్యలపై పోరాటాలే ఎజెండాగా మహాసభలు నిర్మించాలని కోరారు. శాఖ నుండి ఆల్ ఇండియా వరకు సాగే మహాసభలలో



భవిష్యత్తు ఉద్యమాలకు కావలసిన పలు తీర్మానాలను మహాసభలు ఆమోదిస్తున్నాయని ఈ మహాసభలకు ప్రజల నుండి కూడా అపూర్వ స్పందన కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ అధ్యక్షత వహించగా మాజీ పార్లమెంట్ సభ్యులు విజయం బాబురావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట రామారావు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనముగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డి సీతామహాలక్ష్మి, శివకుమారి, సీతమ్మ ,రాజు ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం జిఓ25ను ఉపసంహరించుకో వాలి

**టేకులపల్లి సూర్య ( మేజర్ న్యూస్)-** రాష్ట్ర ప్రభుత్వం అసంబద్ధమైన సర్దుబాటు జి ఓ 25 ను ఉపసంహరించుకో వాలని టిఎస్ టిటీఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర సహా అధ్యక్షులు హత్తిరామ్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం సులానగర్ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రశస్త ఆప్ ట్రైనింగ్ లో మాట్లాడారు. వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తూ పెద విద్యార్థులకు విద్యకు దూరం చేయడమేనన్నారు. పీఆర్ సి నీ వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 5 డిఎలను వెంటనే ఇవ్వాలని, 317 జిఓ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటీఏ రాష్ట్ర నాయకులు సారయ్య, టిఎస్ టీటీఎఫ్ మండల అధ్యక్షులు పూల్సింగ్, వెంకట్రావు, సర్వాన్, మంగిలాల్, క్రిష్ణ, వీరన్న, పార్వతీ, సుశీల,



జ్యోతి, విజయ, లక్ష్మి , సీతా, సుహాసిని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవ లాభాలలో 33% కార్మికులకు అందించాలి జిఎం కు వినతి పత్రం

### టి బి జి కే ఎస్ ఆధ్వర్యంలో నేతలు జాఫర్ హుస్సేన్, రంగనాథ్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి సంస్థ 2023 2024 వార్షిక సంవత్సరంలో సాధించిన లాభాల వాటా చెల్లింపులో కార్మకులకు జరుగుతున్న అన్యాయంపై ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కి టీబీజీకేఎస్ నాయకులు బుధవారం నాడు వినతి పత్రం సమర్పించారు. సింగరేణి సంస్థ 2023–24 సంవత్సరంలో రికార్డు స్థాయి బొగ్గు ఉత్పత్తి సాధించినందున వార్షిక నికర లాభాలు రూ 4701 కోట్లు సాధించినట్లు రాష్ట్ర ముఖ్య మంత్రి సింగరేణి యాజమాన్యం ప్రకటించింది.లాభాల వాటాగా కార్మికులకు 33 శాతం వాటా ఇస్తున్నట్లు చేసిన ప్రకటనపై సర్వత్ర హర్షం వ్యక్తం అయింది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటన ప్రకారం కార్మికులకు రూ 1550 కోట్లను పంపిణీ చేయవలసి ఉన్నది కానీ, నికర లాభాలపై వాటాగా కార్మికులకు రూ 796 కోట్లను మాత్రమే పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించడం పట్ల టీబీజీకెఎస్ తరుపున తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నామని, ప్రతి కార్మికుడికి యావరేజ్ గా రూ 1లక్ష 90,వేలు వస్తాయని ప్రకటించారు. వాస్తవానికి ప్రతి కార్మికుడికి దాదాపు రూ 4 లక్షలు రావాల్సి ఉంది. కార్మికుల ఆవేదనను అర్థం చేసుకోని, పారిశ్రామిక ప్రశాంతతను కాపాడి బాధ్యత తీసుకోవాలని కోరుతున్నాం. సింగరేణి సంస్థ సాధించిన నికర లాభాలపై గతంలో మాదిరిగానే లాభాల వాటా పంపిణీ చేయాలి. కానీ అభివృద్ధి పేరిట రూ 2289 కోట్లను పక్కకు పెట్టడం తీవ్ర ఆక్షేపణీయం.ఇప్పటికైనా కార్మికుల మనోభావాలను గమనించి, రూ 796 కోట్లకు బదులు రూ 1550 కోట్ల చెల్లించాలని మొహమ్మద్ జాఫర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ జాఫర్ హుస్సేన్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సుదర్శన రంగనాథ్, బిఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మెంబర్ దిండిగల రాజేందర్, పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ,గిన్నారపు రాజేష్, లలిత్ పాసి, పాల్గొన్నారు.

# టేకులపల్లిలో గంజాయి నిర్మూలన కోసం అవగాహన సదస్సు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రమైన టేకులపల్లి లోని పోలీస్ స్టేషన్ ఆవరణలో గంజాయి నిర్మూలన కోసం యువకులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు టేకులపల్లి ఎస్ఐ పోగుల. సురేష్ తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడారు. గంజాయి, ఇతర డ్రగ్స్ కారణంగా ఎలాంటి ఆరోగ్య పరమైనా, ఆర్థిక, చట్ట పరమైన సమస్యలు వస్తాయో వివరించి, ఎలాంటి సమాచారం ఉన్నా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుబడునని తెలిపారు. ఇంట్లో పిల్లల ప్రవర్తన లో మార్పు కనిపిస్తే తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. యువత మంచిదాని ఎన్నుకోవాలని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణతో పాటు కార్మిక సంక్షేమమే ప్రధాన ధ్యేయం





### ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ త్యాగరాజు, వైస్‌ప్రెసిడెంట్ రజాక్

**కొత్తగూడెం సింగరేణి , సూర్య (మేజర్‌న్యూస్) -** సింగరేణి పరిరక్షణతో పాటు కార్మిక సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోనునందని ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ త్యాగరాజు ,వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్‌లు తెలిపారు. బుధవారం కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌లో ఫిట్ కార్యదర్శి ఎం.డి.సత్తార్ పాష ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. గడిచిన 2023- 24 వార్షిక సంవత్సరముల లాభాల వాటను 33% గా సింగరేణి కార్మికులకు ఇచ్చే విధంగా ప్రకటించిన సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, సీ.ఎన్.ఎండి ఎన్.బలరాంనాయక్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, కోల్‌బెల్ట్ శాసనసభ్యులు అలాగే గుర్తింపు సంఘం నాయకులు పాల్గొన్నారన్నారు. గత ప్రభుత్వం సింగరేణి లాభాల వాటాను కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి లాభాలను కార్మికులకు గతంలో ఎప్పుడూ లేనివిధంగా 33% బోనస్ పెంచడంతో పాటు మిగతా లాభాలను కార్మిక కుటుంబాల కోసం సింగరేణి విస్తరణ కోసం ప్లాన్ చేస్తున్నది, లాభాలను శ్వేత పత్రం వలె క్లియర్‌గా అందరికి అర్థమయ్యేలా వివరించడం జరిగిందన్నారు. అలాగే అవుట్సోర్సింగ్ కార్మికులకు 25 వేల పైచిలుకు మందికి 5000 చొప్పున లాభాల వాటా ప్రకటించడం శుభ పరిణామని అందుకు కృషి చేసిన ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్‌కు ఔట్సోర్సింగ్ కార్మికులు అభినందనలు తెలియజేశారు. సింగరేణి లాభాల తర్వాత తీసుకుంటున్న చర్యలు ఆ కంపెనీ భవిష్యత్తుకు బాటలు వేయాలని, మిగతా లాభాలను గత సర్కారుకు భిన్నంగా మళ్ళీ కార్మిక సంక్షేమం కోసమే ఖర్చు చేయడంలో భాగంగా సింగరేణి బొగ్గు ఉత్పత్తి విస్తరణకు వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంస్థ అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్నదని తెలిపారు. వికే ఓసిపి అతి త్వరలో వస్తుందని, ఆశాభవాన్ని వ్యక్తం చేస్తూనే కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా, కార్మికుల హక్కులపై రాజీలేని పోరాటం చేస్తున్న యూనియన్ ఐఎన్‌టియుసి అని ఎప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ మెంబర్ ఆల్బర్ట్, బూటుక రాజేశ్వరరావు, జిదుల రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, స్టోర్ ఫిట్ కార్యదర్శి కే.నట్రాజ్, బ్రాంచ్ కార్యదర్శి ఎం.అశోక్, ఆర్గానిక్ సెక్రెటరీ ఐమన్స్, బిక్షపతి, తిరుపతి, అసిస్టెంట్ సెక్రటరీ చందులాల్, యాకువుద్దీన్, సముద్రాల శ్రీనివాస్, దుర్గాప్రసాద్, రహీం, గోగ్గల శ్రీనివాస్, గోవర్ధన్, చంద్ర శేఖర్, బింగి గోపాల్, కాజాపాషా, ప్రవీణ్‌కుమార్, మహేశ్వరరావు, బండి సంపత్, చంద్రశేఖర్, ప్రభాకర్, ఎండి.గౌస్, అంకుష్, కృష్ణ, వేణు, టిఆర్ఎస్ రాజు, సముద్రాల శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, శ్రీకాంత్‌శర్మ, నరేష్, సమ్మయ్య, జివెల్ శ్రీనివాస్, హరీష్, నర్సింగరావు, కళ్యాణ్, బాబర్ భాష, ఎల్లయ్య, కనకయ్య,రామకృష్ణ, పద్మావతి, స్పందన, వాసంతిక, నాయకులు కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు శ్రేయోభిలాషులు సానుభూతిపరులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28 జరిగే ర్యాలీని జయప్రదం చేయాలి

### సనాతన హిందూ ధర్మ ఐక్య వేదిక.. ప్రతినిధి కోడమసింహం



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) -** తిరపతి దేవస్థానంలో జరిగే తప్పుల్ని సరిదిద్దాలని, శ్రీ వెంకటేశ్వర స్వామికి జరిగిన అపరాధం మరలా పునవృత్తం కాకుండా చూడాలని సనాతన హిందూ ధర్మ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 28 న నిర్వహించనున్న ర్యాలీని నిర్వహించనున్నట్లు సనాతన హిందూ ధర్మ ఐక్య వేదిక ప్రతినిధి కోడమసింహం పాండురంగ చార్యులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక రైటర్‌బస్తీలోని విఘ్నేశ్వరస్వామి దేవాలయంలో సనాతన ధర్మాన్ని రక్షించుటకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కలియుగ దైవమైనటువంటి శ్రీ వేంకటేశ్వర స్వామికి అపరాధం జరిగిందని, నేడు ఏకవాక్య తీర్మానం చేశామని, దీనిలో భాగంగా ఈ నెల 28న హిందూ సంస్థలందరూ, బజరంగ్దళ్, అన్ని దేవాలయాల ధర్మకర్తలు, పూజారులు, శాస్త్రీయ పండితులు, పౌరోహితులు, అయ్యప్ప భక్తులు ఎంజిరోడ్‌లోని గణేష్ టెంపుల్ నుంచి విద్యానగర్ కాలనీలో ఉన్నటువంటి కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి దేవాలయం వరకు ర్యాలీలో పాల్గొన్నాలన్నారు. కొత్తగూడెం ఆర్డీవోకి తిరుపతిలో జరిగినటువంటి అపరాధాన్ని ఇప్పటికైనా ప్రభుత్వాలు పట్టించుకోని భక్తుల మనోభావాల్ని దెబ్బతీయకుండా భవిష్యత్తులో జాగ్రత్త పడాలని, ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్ళు తెరుచుకుని తిరపతి దేవస్థానంలో జరిగే తప్పుల్ని సరిదిద్దాలని, వెంకటేశ్వర స్వామికి జరిగిన అపరాధం మరలా పునవృత్తం కాకుండా చూడాలని కోరనున్నట్లు తెలిపారు. సనాతన ధర్మాన్ని రచించుటకు ప్రతి ఒక్కరూ అకుంటిత దీక్షతో ముందుకు రావాలని పిలుపునిచ్చిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం పవన్‌కళ్యాన్ పిలుపుమేరకు అందరు భాగస్వాములు కవాలన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, దేవాదాయ శాఖ కమిషనర్, తెలంగాణ వారికి శాఖ మంత్రికి, జిల్లా కలెక్టర్‌కి, స్థానిక ఆర్డిఓకి, ఎమ్మార్వోకి, తిరుపతి తిరుమల ఈవోకి మెయిల్ ద్వారా వినతిపత్రం పంపడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) :** మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ అంజయ్య విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజన గురుకులం కళాశాల, కస్తూరిబా గాంధీ పాఠశాల, రాజాపురం- ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో బుధవారం ఏఎస్ఐ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఎన్డిపిఎస్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగించడం వలన జరిగే అనర్థాలు గురించి వివరించారు ప్రజలను విద్యార్థులే ముందుండి చైతన్య పరచాలన్నారు డ్రగ్స్ కు అలవాటు పడితే మనసు మన ఆధీనంలో



ఉండదన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ




కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రసాద్, కానిస్టేబుళ్లు జీవన్, రాము, నాగేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.